


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
# వరంగల్
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com



| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| జనగామ | 83.34 |
| పాలకుర్తి | 81.23 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 76.25 |
| పరకాల | 76.85 |
| వర్ధన్నపేట | 73 |
| వరంగల్ పశ్చిమ | 62.49 |
| వరంగల్ తూర్పు | 64 |
| నర్సంపేట | 83 |
| ములుగు | 68 |
| భూపాలపల్లి | 73 |
| మహబూబాబాద్ | 75.93 |
| డోర్నకల్ | 79.32 |










# ఘర్షణలు

- జనగామలో హైటెన్షన్ !
- మరిపెడ,కన్నాయిగూడెంతోపాటు పలు ప్రాంతాల్లో ఉద్రిక్తం
- నర్మెట, తొర్రూర్‌లో ఈవీఎంల మొరాయింపు
- ఏటూర్‌నాగారం ఎలిసెట్టిపల్లిలో ఎన్నికల బహిష్కరణ

▸ మెయిన్‌లో...

# ఉమ్మడి వరంగల్‌లో పోటా పోటీ..

- మెజారిటీ స్థానాలు 'హస్త'గతం..
- బీఆర్ఎస్‌కు భంగపాటు..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ సరళిని బట్టి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలను 'హస్త' గతం చేసుకునే అవకాశాలున్నాయి. వర్ధన్నపేట, నర్సం పేట నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ప్రభావం కనిపించింది. స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల నియో జకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య బిగ్ ఫైట్ నడి చింది. ఈ నియోజకవర్గాల్లో నువ్వా ? నేనా ? అన్న ట్లుగా పోటీ జరిగింది. భూపాలపల్లి, పాలకుర్తి, ములుగు, జన గామ, వరంగల్ తూర్పు, మహబూబాబాద్, డోర్నకల్ ని యోజకవర్గాల్లో కాంగ్రెస్ హవా కొనసాగినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఘటనలేవీ చోటు చేసుకోలేదు. పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీ ల్చుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు పోలింగ్ బూత్‌లలో సాయంత్రం పోలింగ్ సమయానికి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవడానికి రావడంతో సాయంత్రం 6.00 గంటల తరువాత కూడా పోలింగ్ నిర్వహిస్తున్నారు. జిల్లాలో ప్రతి ఎన్నికల్లో భారీ విజయాలను నమోదు చేసిన టిఆర్ఎస్, బిఆర్ఎస్‌గా మార్పు చెందాక వచ్చిన ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంటుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ పోలింగ్ నమోదవు తుందన్న అంచనాల మేరకు భారీ పోలింగ్ జరిగినట్టు కనిపించింది. వరంగల్ పశ్చిమలో ప్రతి ఎన్నికల్లో స్వల్ప పోలింగ్ జరుగుతుందని ఈసారి 10 శాతం పోలింగ్ పెంచాలని అధికార యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసు కుంది. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు చాలా వరకు నగరంలో ఖాళీగా కనిపించాయి. చివరి గంటలో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో వడానికి రావడంతో గేట్లు మూసి వేసి సకాలంలో వచ్చిన ఓటర్లకు ఓటు హక్కును కల్పిస్తున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజక వర్గాలుండగా ఈ ఎన్నికల్లో సుమారు 7 స్థానాలు జనగామ, పాలకుర్తి, భూపాలపల్లి, ములుగు, మహబూ బాబాద్, డోర్నకల్, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యత కనిపిస్తుందని పలువురు రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ పశ్చిమ, పరకాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా ? నేనా ? అన్నట్టుగా పోటీ నెలకొంది. ఈ రెండు నియోజ కవర్గాల్లోనూ కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలుండే అవకాశముందని భావిస్తున్నారు. వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఆధిక్యత కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు.


### రాజకీయ ఉద్దండులకు తీవ్ర పోటీ

పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, సీనియర్ నేత రెడ్యానాయక్‌లకు ఈ ఎన్నికల్లో తీవ్ర పోటీ నెలకొంది. పాలకుర్తిలో 'ఎర్రబెల్లి'ని కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి గట్టిపోటీనిచ్చింది. ఝాన్సీరెడ్డి తన కోడలు యశస్వినీరెడ్డిని చివరి నిమిషంలో రంగంలోకి దింపడం సత్ఫలితాలనిచ్చిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 'ఎర్రబెల్లి', ఝాన్సీ కుటుంబాన్ని మోసం చేశాడని, ఎన్నికల ప్రచారంలోనూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని స్థానికులు తీవ్ర వ్యతిరేకతను కనపరిచారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్‌పై ముందు నుండి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో 'రెడ్యా'పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది.





















### ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. డోర్న కల్ నియోజకవర్గంలోని కురవి మండలం పెద్దతండాలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నా రు. హన్మకొండలోని వడ్డేపల్లి పోలింగ్ కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబసభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. హన్మకొండలోని టీచర్స్‌కాలనీలో పోలింగ్ బూత్‌కు కుటుంబసభ్యులతో కలిసి వచ్చి ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ బూత్‌కు వచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగాపురం ఇందిరా తన ఓటు హక్కును విని యోగించుకున్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్లు

వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ లు ఉదయాన్నే ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా రాంనగర్‌లోని శ్రీనిధి

▸ మిగతా2లో...

c m y k

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం డిసెంబర్ 01, 2023 www.navatelangana.com

## తక్షణమే టీఏ, డీఏలు ఇవ్వాలి

**ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్**

**నవతెలంగాణ- ములుగు**



గత అసెంబ్లీ (2018 )ఎన్నికలలో పోలింగ్ బూతుల దగ్గర మెడికల్ క్యాంప్ డ్యూటీ లు చేసిన ఆశా లకు టీఏ, డీఏ కింద ఒకరికీ 500 రూపాయలు చొప్పున ఇచ్చారని, ఈ సారి టీఏ, డీఏ లు ఇవ్వకుండా అధికారులు ఆశా లను విస్మరించడం సమంజసం కాదని ఆశా యూనియన్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం రవిగౌడ్ మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు మెడికల్ క్యాంప్ డ్యూటీ చేశారాని అన్నారు. ఆశా లకు పిక్స్ వేతనాలు లేకశ్రమ దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మానవతా దృక్పథంతో అలోచించి ఆశాల కు టీఏ, డీఏల కింద ఒకరికి 1000 రూపాయలు చొప్పున ఇవ్వాలని రవిగౌడ్ డిమాండ్ చేశారు.

# ఉమ్మడి వరంగల్‌లో పోటా పోటీ..

పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక మహబూబాబాద్ పట్టణంలోని పోలింగ్ బూత్ వద్దకు చేరుకొని ఓటర్ల క్యూలైన్‌లో వుండడంతో క్యూలో నిలబడి అరగంట వేచి చూసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ**

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా హన్మకొండలోని మర్కజీ ఉన్నత పాఠశాలను సందర్శించి పోలింగ్‌ను పరిశీలించారు. వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

**ఉషాదయాకర్‌రావును అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలోని పోలింగ్ కేంద్రంలోకి బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు వెళ్తుండగా, కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకొని పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఉషా దయాకర్‌రావు వెనుతిరిగారు.

**పలుచోట్ల ఘర్షణలు**

పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో పోలీసులు లాఠీఛార్జి చేసి చెదురగొట్టారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో



కాశిబుగ్గ ప్రాంతంలో బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్‌కు, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ గుండేటి నరేందర్ మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. శివనగర్ ప్రాంతంలో బిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరించడంపై బీఆర్ఎస్ అభ్యర్థిని నిలదీయడమే కాకుండా పరుషంగా దూషించారు.

## బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం ?

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో మొత్తం 21 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇందులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ తోపాటు ఇతరులు పోటీపడ్డారు.ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఎవరు గెలుపొందుతారో అనేది డిసెంబర్ 3న తెలియనుంది. అప్పటి వరకు అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో భద్రంగా ఉంటుంది.పల్లెల్లో కొందరు ఇరువర్గాల పార్టీల నాయకులు మా నాయకుడు గెలుస్తాడని, లేదు మా నాయకుడు అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని, లేదు..లేదు మా నాయకుడు అత్యధిక మెజార్టీవో గెలుపు ఖాయమని లెక్కలు వేస్తూ బెట్టింగ్ లు కాస్తున్నారు. ఏదేమైనా డిసెంబర్ 3న సాయంత్రం వరకు అభ్యర్థుల భవితత్వం తేలనుంది.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**తాడ్వాయి మండలంలో 95శాతం పోలింగ్**

**నవతెలంగాణ- తాడ్వాయి**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో 26 పోలింగ్ బూత్లలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. లవ్వాల, కామారం(పిటి) రెండు కొత్త బూతులు ఏర్పడ్డాయి. మండలంలో 17, 750 మొత్తం ఓట్లు ఉన్నాయి. స్త్రీలు 9021, పురుషులు 8729 ఉన్నారు. మండలంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు పోటాపోటీగా ఓటర్లు ఓటు వేసినట్లు సమాచారం. అసలు అంచనాలకు అందకుండా ఈ ఎన్నికల్లో ఓటరు తమ తీర్పు ఇవ్వబోతున్నట్లు పేర్కొంటున్నారు. రంగాపూర్ లో ఈవీఎంలు ప్రారంభంలోనే మోరాయించాయి. అధికారులు వెంటనే ఆ సమస్యను పరిష్కరించి ఓటింగ్‌కు ఎలాంటి అంతరాయం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. మండలం మొత్తం 95శాతం పోలింగ్ అయ్యాయి. మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుండే ఓటర్లు బార్లు తీరారు. జిల్లా ఎస్పీ, డిఎస్పి, ఓఎస్డి ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించారు.

**మహాదేవపూర్ మండలంలో 85.48శాతం పోలింగ్**

**మహదేవపూర్ :** మహాదేవపూర్ మండలంలో మొత్తంఓటర్లు24,589లైన ఓట్లు21,000 19ఇందులో పురుషులు పదివేల 256మహిళలు10763కాగాంలో మొత్తం 34 పోలీస్ స్టేషన్ల ద్వారా24, 589ఓటర్లకు గాను 21వేల పంతొమ్మిది మందిఓటు హక్కును వినియోగించుకున్నట్టు ఎన్నికల అధికారి తాసిల్దార్ లక్ష్మీరాజయ్య తెలిపారు

**మంగపేట మండలంలో 87.87 శాతం పోలింగ్**

**మంగపేట :** అసెంబ్లీ ఎన్నికలు మండలంలో భారీ బందోబస్తు నడుమ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన 46 పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. యువత, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. గతంతో పోలిస్తే ఈ మారు మండలంలో ఓటింగ్ శాతం పెరిగింది. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తొలిసారిగా తమ ఓటును వేసి ఆనందం వ్యక్తం చేశారు. మొత్తంగా మండలంలో ఈ మారు 87.87 శాతం ఓటింగ్ పోలైనట్లు అధికారులు తెలిపారు.

**వాజేడు మండలంలో 82శాతం పోలింగ్**

**వాజేడు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ప్రక్రియ భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండలం లో గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 18681కాగా పురుషులు 9089,స్త్రీలు9592 మందికి గాను 16452 ఓట్లు పోల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో స్త్రీలు 8473,పురుషులు 8077 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మండలం మొత్తం 88శాతం ఓట్లు వచ్చినట్లు అధికారులు తెలయజేశారు. మండలంలో 27 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు. గురువారం ఉదయం 7 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినా.. మధ్యాహ్నా సమయం నుండి మాత్రమే ఎక్కువ మంది ప్రజలు రావడం తో కొన్ని పోలింగ్ కేంద్రాలలో సమయం సరిపోక ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చింది. ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**చిట్యాల మండలంలో 76శాతం పోలింగ్**

**చిట్యాల :** అసెంబ్లీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. స్వచ్ఛందంగా ఓటర్ కేంద్రాలకు తరలి వెళ్లి తమ ఓటు హక్కును 76శాతం వరకు ఓటర్లు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు గండ్ర వెంకట రమణారెడ్డి గండ్ర సత్యనారాయణరావు బూత్‌లను పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

**మల్హర్ మండలంలో 84 శాతం పోలింగ్**

**మల్హర్‌రావు :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 15 గ్రామాల్లో 22పోలింగ్ బూత్‌లలో చిన్న చిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో మొత్తం 21,893 ఓటర్లు ఉండగా 18,431 ఓటర్లు తమ ఓటును వినియోగించుకొని 84.18 శాతం ఓటింగ్ నమోదైనట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. పెద్దతూండ్ల గ్రామంలో ఒకటే పోలింగ్ బూత్ ఉండటంతో కొద్దిసేపు ఓటర్లు బారులు తీరడంతో తోపులాట నెలకొంది. అడ్వాలపల్లిలో పోలీసులకు స్థానిక నాయకులకు చిన్నపాటి ఘర్షణ జరిగింది. ఎలాంటి సంఘటనలు జరగకుండా కొయ్యూర్ ఎస్ఐ భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలాను కాటారం డిఎస్పీ,సీఐ సందర్శించారు.

**మొగుళ్లపల్లి మండలంలో 87శాతం పోలింగ్**

**మొగుళ్ళపల్లి :** మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు గాను 37 పోలింగ్ కేంద్రాలలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు జరుగగా 87 శాతం పోలింగ్ జరిగినట్లు ఏ ఈ అర్ ఓ సునీత తెలిపారు. మండలంలో 29854 ఓట్లు ఉండగా 26065 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మొగుళ్ళ పల్లి లో కాంగ్రెసు, బీఆర్ ఎస్ వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకోగా ఎస్సై శ్రీధర్ పోలీసు సిబ్బందితో పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఇరు వర్గాలను శాంతింపచేశారు. మొట్లపల్లి, ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఈ వి ఎం లు మొరాయించడంతో ఓటర్లు నిరాశకు గురయ్యారు. ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో ఈ వి ఏం లు మొరాయించడంతో ఆలస్యంగా స్టార్ట్ అయిన రాత్రి 7.30 వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్లారెడ్డి పల్లికి స్పెషల్ ఫోర్స్ డిఎస్పీ నారాయణ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని శాంతింపజేశారు. దీంతో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇస్సిపేట పోలింగ్ కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పరిశీలించారు.

**టేకుమట్ల మండలంలో 87శాతం పోలింగ్**











**టేకుమట్ల :** శాసనసభ సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల ఎన్నికల అధికారి, తహసిల్దార్ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని 24 గ్రామపంచాయతీలలో 28 పోలింగ్ స్టేషన్లో మొత్తం 21715 ఓటర్లు ఉండగా 19045 ఓట్లు పోలయ్యాయని సుమారుగా 87 శాతం వచ్చినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది ద్వారా సేవలు అందించారు.

**ఏటూరునాగారంలో 81.75 శాతం పోలింగ్**

**ఏటూరునాగారం ఐటిడిఏ :** ఏటూరునాగారం మండల వ్యాప్తంగా 28 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 23 వేల 150 మంది ఓటర్లు ఉన్నారు. కాగా 18931 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ బూత్ అధికారులు ఈవీఎంలతో మండల కేంద్రాన్ని చేరుకోవడానికి రాత్రి 8 గంటల సమయం పట్టింది. అధికారులు పోలింగ్ శాతాన్ని వెల్లడించారు. మండల వ్యాప్తంగా 81.75శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్ వికలాంగుల కోసం వాహనాలను ఏర్పాటు చేయగా దివ్యాంగులు వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాన్ని చేరుకున్నారు. అక్కడ ఉన్న వాలంటీర్లు ట్రై సైకిల్స్ ద్వారా వారిని పోలింగ్ బూత్ లోకి తీసుకెళ్లి ఓటు హక్కు కల్పించారు. గొత్తికోయ గుడాల్లో ఉంటున్న వారికి నాయకులు ప్ర









## ఓటు హక్కు వినియోగించుకున్న సీఐ రవిరాజు దంపతులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిఐ రవిరాజు, ఆయన సతీమణి ఆత్మకూర్ మండల కేంద్రంలో మోడల్ పోలింగ్‌స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రవిరాజు మాట్లాడారు రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, విధిగా వినియోగించుకోవాలని సూచించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలు తమ ఓటు హక్కును శాంతియుతంగా వినియోగించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రశాంతంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు, మైలారంలో పోలింగ్‌కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచారంపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం, రెండు వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసుల స్వల్ప లాఠిచార్జి, ఐదు గ్రామాలలో రాత్రి 7 వరకు కొనసాగిన కొనసాగిన పోలింగ్.




నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
శుక్రవారం | డిసెంబర్ 1, 2023 | www.navatelangana.com


# జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

- సాయంత్రం 5 గంటల వరకు 62.46%
- యువ ఓటర్ల తీర్పే కీలకం

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు గురువారం జరిగిన ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉదయం ఏడు గంటలకే ఓటింగ్ ప్రారంభమైంది. ఇందులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రధానంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుండి ఓటర్లు బారులు తీరారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో అధికారులు సరైన వసతులు కల్పించలేదు ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల్లో సరైన వెలుతురు లేకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.ఉదయం నుండి హన్మకొండ కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.

### ఆర్ట్స్ కాలేజీలో ఓటు వేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అది మన అందరి బాధ్యత అని అన్నారు. నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2లక్షల 86 వేల 68 మంది ఓటర్లు ఉన్నారు ఇందులో పురుషులు 1,41,666 మంది మహిళలు 1,45,009 మంది ఉన్నారు. ఇందులో యువ ఓటర్లు 5,800 మంది ఉన్నారు.

### యువ ఓటర్ల తీర్పే కీలకం

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ప్రధాన పోటీ జరిగిందని అంచనా. గట్టి పోటీ ఇస్తుందనుకున్న బీజేపీ చతికిలబడింది. తటస్థ ఓటర్లు ఎక్కువగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. అయితే దాదాపు 6000 మంది యువ ఓటర్లు ఎటువైపు వేశారో వారికే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయి.

### టి.సౌమ్య, యువ ఓటరు

నేను బీటెక్ ఇటీవల పూర్తి చేశాను. ప్రస్తుతం బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాను మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉంది . రాజకీయాల్లో యువత ఎక్కువగా రావలసిన అవసరం ఉంది గెలిచిన నాయకులు ప్రజాసేవలో ఉండే వారికి ఓటు వేశాను...

### భేతి వర్షిత్ రెడ్డి, యువ ఓటరు

నేను బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను నాకు ఇప్పుడే మొదట ఓటు వేసే అవకాశం వచ్చింది. ఓటు వేయడం చాలా ఆనందంగా ఉంది. ప్రధానంగా రాజకీయ నాయకులు నిస్వార్థంగా పనిచేసే వారు అయితే దేశంగానే రాష్ట్రంగానే అభివృద్ధి సాధిస్తుంది ప్రజలకు సేవ చేసే వారికి అభివృద్ధి సాధించే వారికి ఓటు వేశాను...

### ప్రశాంతంగా పోలింగ్

**శాయంపేట :** మండల పరిధిలోని 24 గ్రామాలలో గురువారం సార్వత్రిక ఎన్నికలు మైలారం గ్రామంలో మినహా మిగిలిన గ్రామాలలో ప్రశాంతంగా జరిగాయి. గట్లకానిపర్తి గ్రామంలో మాక్ పోలింగ్ సమయంలో వీవీ ప్యాడ్లు మొరాయించగా అధికారులు వాటిని మార్చివేసి కొత్తవి ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ 316 లో ఈవీఎం కొద్దిసేపు మొరాయించడంతో టెక్నీషియన్ సరి చేయగా యథావిధిగా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు.

### మైలారంలో స్వల్ప ఉద్రిక్తత

మండలంలోని మైలారం గ్రామంలో అధికార పార్టీ చెందిన నాయకులు పోలింగ్ కేంద్రంలోని క్యూలైన్ల వద్ద నిలబడి ప్రచారం చేస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం చెప్పారు. గ్రామానికి చెందిన నూనె కిరణ్ ఏజెంట్ రిలీవర్ పేరుతో పోలింగ్ కేంద్రంలో ఉండగా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్కు ఫిర్యాదు చేయగా అతన్ని బయటికి పంపించి వేశారు. పలుమార్లు అధికార పార్టీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వస్తుండడంతో ఒక దశలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేశారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల వరకుచెదరగొట్టారు. రాత్రి 7 గంటల వరకు కొనసాగిన పోలింగ్ ప్రక్రియ.

శాయంపేట గ్రామంలోని పోలింగ్‌స్టేషన్ 305, మైలారంలోని పోలింగ్ స్టేషన్ 303లో సాయంత్రం నాలుగు గంటల లోపు భారీ సంఖ్యలో ఓటర్లు రాగా, ఎస్సై దేవేందర్ ఓటర్లందరినీ క్యూ లైన్లో నిలబెట్టి రాత్రి 7 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగించారు. శాయంపేట మండలంలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో 90 శాతంకు పైగా పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

**ఆత్మకూర్ :** మండలంలో అన్ని గ్రామాల్లో 32 పోలింగ్ కేంద్రాల్లో గురువారం జరిగినా శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం ఏడు గంటల నుండి ఓటర్లు పోలింగ్ తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడక్కడ కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో 1139 ఓట్లకు గాను ఒకే పోలింగ్ బూత్ ఉండడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. రెండు బూతులు ఉంటే మాకు ఇబ్బంది ఉండేది కాదని ఓటర్లు వాపోయారు. పోలింగ్ కేంద్రాల్లోను వివిధ పార్టీల అభ్యర్థులు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆత్మకూర్ సిఐ రవి రాజు ఎన్నికల నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తాసిల్దార్‌సురేష్ కుమార్ ర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ రవీందర్‌రావు, అధికారులు విధులు నిర్వహించారు.

**పరకాల :** పరకాల నియోజకవర్గంలోని పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు పటిష్టమైన భారీ బందోబస్తు చేపట్టడంతో ప్రశాంతంగా ఎన్నికల సంగ్రామం ముగిసింది. పట్టణంలోని 42వ బూత్‌లో టిఆర్ఎస్ అభ్యర్థి చల్ల ధర్మారెడ్డి దంపతులు ఓటు వేశారు. అదేవిధంగా మండలంలోని నాగారం, పైడిపల్లి, వెంకటపురం, హైబతుపల్లి, లక్ష్మీపురం, మలక్పేట, వేలంపల్లి, పోచారం, అలియాబాద్, కామారెడ్డి పల్లె గ్రామాల్లో సైతం భారీ బందోబస్తు మధ్య ఎన్నికల అధికారులు ప్రశాంతంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనేలా సకల సౌకర్యాలు కల్పించారు. ముందస్తుగా పోలీస్ అధికారులు సమస్యాత్మకమైన పోలి కేంద్రాల్లో వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణ కేంద్రంలో స్థానిక బీసీ కాలనీ, మాదారం కాలనీలో మోడల్ పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయడంతో ఓటర్లు ఎన్నడూ ఇలాంటి సౌకర్యాలు కల్పించలేదని సంతోషంగా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఇలాంటి మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎన్నికల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

**వేలేరు :**మండలంలో సాయంత్రం 7 గంటలవరకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కమ్మరిపేటలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గుండె విజయ రామారావు, స్టేషన్‌ఘనపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం ఓటు హక్కు వినియో గించుకున్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని వేలేరు మండలంలోని 18 బూతులలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కమ్మరిపేట, శాలపల్లి గ్రామాలలో ఐదు గంటల తర్వాత పోలింగ్ కేంద్రాలలో ఉన్నటువంటి ఓటర్లు 7 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. వేలేరు ఎస్సై డి.హరిత ఆధ్వర్యంలో కేంద్ర బలగాల సహాయంతో పటిష్ట భద్రత ఏర్పాట్ల మధ్య పోలింగ్ ప్రశాంతంగా అధికారులు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల పోలింగ్ బూతులను టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరలు సందర్శించారు. మండల కేంద్రం వేలేరులో 81.18 % పోలింగ్ నమోదైంది. మల్లికుదుర్ల గ్రామ పరిధిలో 87.25 , పీచర గ్రామ పరిధిలో 86 .02 శాతం పోలింగ్ నమోదైంది. మండల వ్యాప్తంగా 80% పైగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు సమాచారం .

### కాజీపేటలో పోలింగ్ ప్రశాంతం...

**కాజీపేట :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. రాష్ట్రంలో ఎన్నికల కమీషన్ నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఎలాంటి గొడవలు జరుగకుండ ఓటర్లు ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగం చేసుకున్నారు. ఓటర్లు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలోని 156 బూత్ ఈవీఎం మీషన్ టెక్నికల్లో మొరాయించింది. ఈ బూత్ దాదాపు గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఉదయం సమయంలో ఓటర్లు తక్కువగా పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మధ్యాహ్నం తరువాత భారీగా ఓటును సద్వినియోగం చేసుకునేందుకు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలి వచ్చారు. ఓటర్లు గంటల తరబడి క్యూలైన్లో నిల్చోని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ పర్య వేక్షణలో సాయుధ పోలీసులు ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పట్టణంలోని సామస్యాత్మక ప్రాంతాలైన సోమిడి, బాపూజీనగర్, బాబు క్యాంప్, దర్గాఖాజీపేటలో సాయుధ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక సీఐ సార్ల రాజు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. కాజీపేట మండలం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మడికొండ, కడిపికొండ, తరాలపల్లి, బట్టుపల్లి కొత్తపల్లి, అమ్మవారిపేట, టేకులగూడెం, అయోధ్య పురం రాంపేట కుమ్మరిగూడెం గ్రామాలలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మడికొండ సీఐ వేణు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది.

### తొలి ఓటును వినియోగించుకున్న కవలలు

**పరకాల :** పరకాల నియోజకవర్గంలోని పట్టణ కేంద్రం మాదారం కాలనీలో మాదారం పోలింగ్ కేంద్రంలో తొలిసారిగా కవలలు తమ ఓటును వినియోగించుకోవడంతో స్థానిక మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి శేషాంజనేయ స్వామి, ఎన్నికల సిబ్బంది కవలలను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని విలీన గ్రామాలైన రాజిపేట, సీతారాంపురం, పట్టణ కేంద్రంలో ఎన్నికల నిర్వహణ అధికారులు, పోలీస్ అధికారులు భారీ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ చేపట్టగా పట్టణంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లైన వృద్ధులు, వికలాంగులు, మహిళలు, యువత ఉత్సాహంగా ఓటు వేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సిఐ వెంకట్ రత్నం, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ,కేంద్ర పోలీసు బలగాలు భారీ బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు సిబ్బందికి పోలీసు అధికారులకు మంచినీటి వసతితో పాటు భోజన వసతులను కల్పించారు. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రం గేటు లోపల ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేంతవరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు.











### శిలాఫలకం మూసి వేయకపోవడంపై కాంగ్రెస్ నాయకుల అసంతృప్తి

**శాయంపేట :** మండలంలోని సూర్యనాయక్ తండ గ్రామంలో ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో చేపట్టనున్న జీపి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శిలాఫలకాన్ని వేశారు. గురువారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుతం కొనసాగుతున్న జీపి భవనంలో పోలింగ్ స్టేషన్ 281 అధికారులు ఏర్పాటు చేశారు. జీపి భవన ఆవరణలో ఎమ్మెల్యే వేసిన శిలాఫలకం దర్శనమిస్తుందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శిలాఫలకాన్ని గుడ్డలతో కప్పివేయాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అధికారులకు విన్నవించిన ట్లు తెలిపారు. అయినప్పటికీ శిలాఫలకం మూసివేతకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాంగ్రెస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు.

### ఒక గ్రామం ఓటర్ల పేర్లు, మరొక గ్రామంలో నమోదు

మండలంలోని గంగిరేణిగూడెం గ్రామం శివారు సూర్యనాయక్ తండాను అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి హయాంలో కొత్త గ్రామపంచాయతీగా ఏర్పడింది. గంగిరేణిగూడెం పోలింగ్ స్టేషన్ 280లో 690 మంది ఓటర్లు ఉండగా, సూర్యనాయక్ తండ పోలింగ్ స్టేషన్ 281లో 495 మంది ఓటర్లు ఉన్నారు. గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన 400 మంది ఓటర్ల పేర్లు సూర్యనాయక్ తండ ఓటర్ జాబితాలో ఉండగా, సూర్య నాయక్ తండాకు చెందిన 250 మంది ఓటర్ల పేర్లు గంగిరేణిగూడెం ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు అయ్యాయి. దీంతో ఆ గ్రామం ఓటర్లు ఈ గ్రామానికి, ఈ గ్రామం ఓటర్లు ఆ గ్రామానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్టోబర్ 30 వరకు ఓటర్ల జాబితా సవరణ చేపట్టినప్పటికీ ఒక గ్రామ ఓటర్ల పేర్లు వందల సంఖ్యలో మరొక గ్రామంలో నమోదు కావడంపై గ్రామస్తులు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఎవరి గ్రామ ఓటర్ల పేర్లు వారి గ్రామంలోనే నమోదు జరిగేలా సవరణ చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

### ఎన్నికలవేళ... వృద్ధులకు చేయూత

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో టీజేఏ వై రాష్ట్ర నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్ వృద్ధురాలని చేతులపై పోలింగ్ కేంద్రానికి ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు. శాయంపేట గ్రామంలో ప్రదీప్ ఎన్నికల గడువు సమయానికి ఒక నిమిషం ముందు వస్తున్న వృద్ధురాలిని ఓటు వేయించడానికి చేతులపై పోలింగ్ కేంద్రానికి ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు.

**దామెర :** మండలంలో శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 5 గంటల వరకు కొనసాగించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పుంజుకొని ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ముగిసే సమయానికి మండలంలో 81 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం డిసెంబర్ 01, 2023 www.navatelangana.com

## పోలింగ్ బూత్‌లో కార్పొరేటర్ ప్రచారం

### అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు పోలింగ్ బూత్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్రిస్టియన్ కాలనీలోని గ్రేయిన్ మార్కెట్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఓటు వేసేందుకు వచ్చిన కార్పొరేటర్ బాబు ఓటు వేయకుండా ఓటర్లందరికి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. విషయం తెలిసిన కాంగ్రెస్ బీజేపి నాయకులు అక్కడే ఉన్న పోలీసులకు విషయం చెప్పారు. పోలీసులు పోలింగ్ వెళ్లి వస్కుల బాబును బయటకు వెళ్లవలసిందిగా కోరారు. అయినప్పటికీ బాబు అక్కడే ఉంటూ ప్రచారం చేస్తుండడంతో కాంగ్రెస్ బిజెపి శ్రేణులు లోపలికి వెళ్లి బాబు ప్రచారాన్ని అడ్డుకొని, ఆందోళన చేపట్టారు. విషయం తెలిసిన పోలీస్ ఉన్నత అధికారులు పెద్ద ఎత్తున బెటాలియన్ దింపడంతో వారు వచ్చి కార్పొరేటర్ బాబును ఓటు వేయించి బయటికి పంపారు.



# నర్సంపేటలో పోటెత్తిన ఓటర్లు..

**నర్సంపేటలో 5గంటల వరకు 83 శాతం పోలింగ్**

**పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ..**

**స్వల్ప ఉద్రిక్తత..పోలీసుల మోహరింపు..**

నవతెలంగాణ-నర్సంపేట

శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఓటర్లు పోటెత్తారు. ఉదయం 7గంటలకే పోలింగ్ స్టేషన్ల ఎదుట ఓటర్లు చేరుకున్నారు. మధ్యాహ్నం తర్వాత బారులు తీరడంతో పోలింగ్ శాతం పెరుగుతూ పోయింది. గతంతో పోల్చితే ఘననీయమైన స్థాయిలో పోలింగ్ పెరిగనుంది. నియోజకవర్గంలో 283 పోలింగ్ స్టేషన్‌లల పరిధిలో 2,32,179మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 5 గంట లకు 83 శాతం పోలింగ్ నమోదు అయింది. 1,92,708 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. కిందటి సారితో పోల్చితే ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్ల వద్దకు చేరుకున్నారు. దుగ్గొండి మండలం నారాయణ తండాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల నడుమ ఘర్షణ చేసుకొంది. పోలీసుల మోహరించి ఇరువురిని చెదరగొట్టారు. పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల ఎదుట భారీ



స్థాయిలో పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. 16 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో ఉండగా ప్రధానంగా బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నడుమ పోటి నెలకొన్నది. తదుపరి బీజేపీ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు(ప్రతాప్) ఆ పార్టీ సంప్రదాయక ఓట్లకు మించి తెచ్చికొనే అవకాశం ఉంది. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పట్ల ఓటర్లలో పెద్దగా వ్యతిరేకత కానరాకున్నప్పటికీ ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు భారీ స్థాయిలో వీచాయి. ప్రత్యేకించి యువ ఓటర్లు బాహటంగానే బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా దుమ్మెత్తారు. యువ ఓటర్లు అత్యధికంగా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. బీజేపీకి కూడా యువ ఓటర్లు అనుకూలత ఓటేసినట్లు తెలుస్తుంది. దాదాపు 50 వేల మంది యువ ఓటర్లు ఉండగా ఇందులో కాంగ్రెస్, బీజేపీలు పంచుకొన్నారనే చెప్పాలి. కాంగ్రెస్‌కు అత్యధికులు అనుకూలంగా ఓటేసినట్లు కన్పిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లి తమ సొంత ఊరిలో ఓటు వేసేందుకు చేరుకున్నారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి పట్ల సానుకూలత అనుబంధం లేకపోయినా బీఆర్ఎస్‌కు వ్యతిరేకత భావం వ్యక్తం కావడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. పోలింగ్ సరళిపై కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఊహించని రీతిలో యువ ఓటర్ల ప్రభావం పడే అవకాశం లేకపోలేదని తెల్సుతుంది. రైతులు, వృద్ధులు, మహిళ ఓటర్లు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వేసినట్లు కన్పిస్తుంది. నియోజకవర్గంలో నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ, నర్సంపేట రూరల్ మండలాలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నట్లు పలువురు విశ్లేసిస్తున్నారు. నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలబలాలు సమానస్థాయిలో వెళ్లగా చెన్నారావుపేట మండలంలో కాంగ్రెస్ అభ్యర్థికి స్వల్ప ఆధిక్యత వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా బీఆర్ఎస్ ఆశించిన స్థాయిలో మెజార్టీ రాకపోవచ్చనే అభిప్రాయం ఓటర్ల ద్వారా వ్యక్తమౌతుంది.



## ఓటింగ్ సరళిని పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్

నవతెలంగాణ - వర్ధన్నపేట

వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళని పరిశీలించారు. నియోజకవర్గంలోని పర్వతగిరి ఐనవోలు మండలం లో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీంద్రరావు తో కలిసి ఆయన ఒంటిమామిడిపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సర్పంచ్ జన్ను కుమారస్వామి , రైతుబంధు చైర్మన్ మునిగాల సంపత్ , సతీష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



**ఓటు హక్కును వినియోగించుకున్న అరూరి**

ఫాతిమా నగర్‌లోని బిషప్ బెరెట స్కూల్ పోలింగ్ కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లిఅరూరి రమేష్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ - పర్వతగిరి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వస్థలం పర్వతగిరి మండల కేంద్రం లోని జెడ్పీ ఎస్ఎస్ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అది మన అందరి బాధ్యత అని, ఆలస్యం చేయకుండా ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని అన్నారు.

## మహిళా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పూర్తిగా మహిళలచే నిర్వహించబడి ప్రత్యేకంగా కొత్తవాడలోని గోల్డెన్ ఓక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. పోలింగ్ కొనసాగుతున్న విధానాన్ని పరిశీలించి ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 5 ప్రాంతాల్లో మహిళలచే నిర్వహించేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటర్ల కు స్వాగతం పలికేలా ఆహ్వాన బ్యానర్,ఎంట్రన్స్ నుండి గ్రీన్ కార్పెట్ ఏర్పాటుతో పాటు బెలూన్ లతో అలంకరణ, మాతృమూర్తులతో వచ్చే పిల్లలు ఆడుకోవడానికి ఆట బొమ్మల ఏర్పాటు, మహిళా పోలింగ్ సిబ్బందికి ఏక రూప దుస్తులు (డ్రెస్ కోడ్), ప్రత్యేకం గా ఫీడింగ్ రూం ఏర్పాటు, పోలింగ్ కేంద్ర ఆవరణలో రంగవల్లులు



, సెల్ఫీ పాయింట్, వాష్ రూం ల ఏర్పాట్లు, తదితర వాటి పట్ల ప్రశంసించారు. కరీమాబాదులో పిడబ్ల్యుడి వృద్ధుల కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, చింతల్ ప్లాటినం జూబ్లీ పాఠశాలలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అరూరి

నవతెలంగాణ - పర్వతగిరి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను గురువారం వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పరిశీలించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి మండలంలోని 37 బూత్‌లలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి తన ఓటును ఉన్నత పాఠశాలలోని 73వ బూత్‌లో వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థిగా 50వేల మెజార్టీకి పైగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలో జరుగుతున్న ఎన్నికలను పరిశీలించారు. బీఎస్పీ అభ్యర్థి గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ బహుజనులంతా మా వైపే ఉన్నారు గెలిపించుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న ఎన్నికల సరళని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని గుండ్ల పహాడ్, ఇతర పలు గ్రామాలలో ఓటర్లకు తగు సౌకర్యాలు లేకుండా నిర్వహించారు.



## ఓటు వేసిన కలెక్టర్,బల్దియా కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పీ ప్రావీణ్య వరంగల్ పశ్చిమ నియోజక వర్గం లోని హన్మకొండ రాజ్పుత్ వాడ తేజస్ జూనియర్ కాలేజి పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగించుకున్నారు. అదేవిధంగా హన్మకొండ లో కమిషనర్ క్యాంప్ కార్యాలయ సమీపంలో గల ప్రాంతీయ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్




ఆఫీసర్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

నవతెలంగాణ - మట్టెవాడ

వరంగల్ తూర్పు ఎన్నిక బరిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ,ఓ సిటీలో తన ఓటు హక్కును వినియోగించుకోగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పెరికవాడలోనీ ప్రభుత్వ పాఠశాలలో తన కుటుంబంతో సహా ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థురాలు కొండ సురేఖ తన ఓటు హక్కును కూరగాయల మార్కెట్ ,ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జెడ్పీ చైర్పర్సన్ జ్యోతి

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## పర్వతగిరి మండలంలో 89.79శాతం పోలింగ్

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని 19(పాత జీపీలు) గ్రామాల్లోనీ 45 పోలింగ్ కేంద్రాల్లో 37వేల 537 ఓట్లు ఉండగా గురువారం జరిగిన ఎలక్షన్‌లో 33 వేల 708 ఓట్లు పోలయ్యాయి. 89.79 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆఫీసర్లు తెలిపారు.



c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | డిసెంబర్ 1, 2023 | www.navatelangana.com



## జీడికల్‌లో ధ్వజారోహణ అగ్నిప్రతిష్ట

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని జీడికల్ గ్రామంలో శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామ చంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అగ్నిప్ర తిష్ట, ద్వారతోరణ పూజ,ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఇం దులో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శేషభారతి, జూనియర్ అసిస్టెంట్ కే.రాములు, యాగ్నీకులు గట్టు శ్రీనివాసాచార్యులు, విజయ సారథి,అర్చకులు, భార్గవాచార్యులు, మురళీ కృష్ణమాచార్యులు, రాఘవా చార్యులు, ఆచార్యవర్చిష్, బుచ్చయ్య శర్మ, భరత్, మల్లేష్, శంకర్, రమే ష్, అర్చకులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పోలింగ్ సరళిని పరిశీలించిన కడియం

**నవతెలంగాణ-లింగాలగణపురం**

మండలం లోని నెల్లుట్ల లింగాల గణపురం గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం సందర్శించి పరిశీలించారు. ఓటింగ్ పై పార్టీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ చిట్ల జయ శ్రీ ఉపేందర్‌రెడ్డి, మండల నాయకులు మల్లేశం, యాదగిరి, రాజు, వీరన్న, చంద్రయ్య, శ్రీహరి, గంగాధర్, బిక్షపతి, అశోక, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రం

- 5 గంటల తదుపరి ఓటు వేసిన ఓటర్లు

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐదు గంటల తర్వాత పోలింగ్ కేంద్రం 52లో 1415 ఓట్లు ఉండగా పోలింగ్ సమయానికి 900 ఓట్లు పోలయ్యాయి. 5 గంటల తర్వాత సుమారుగా 252 మందికి టోకెన్లు ఇచ్చి వరుస క్రమంలో నిలబెట్టి ఓటు వేయిస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉప్పరపల్లి గ్రామంలో 92 పోలింగ్ కేంద్రంలో 1025 ఓట్లు ఉండగా 852 ఓట్లు పోలయ్యాయి. 5 గంటల తర్వాత ఓటు వేయాల్సిన ఓటర్స్ 183 మందికి టోకెన్లు ఇచ్చి ఓటు వేయించారు.

## ఓటమి భయంతోనే దాడులు : పల్లా రాజేశ్వర్ రెడ్డి

**నవతెలంగాణ-జనగామ**



జనగామ నియోజకవర్గంలో ప్రతిపక్ష బీజే పీ, కాంగ్రెస్ పార్టీలు ఓటమి భయంతోనే దాడు లకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం జనగా మ పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ వర్గీయులు అభ్యర్థుల ప్రోత్సాహంతో ఓటమి భయంతోనే ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ కేంద్రాల వద్ద ఓట ర్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఇది ప్రజాస్వా మ్యానికి మంచి సంకేతం కాదన్నారు. ప్రతిపక్షాలు ఏరలాంటి సమస్యలు సృష్టించిన పార్టీ కార్యకర్తలు, శ్రేణులు సమన్వయంతో ఉండాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పోరెడ్డి

**నవతెలంగాణ-లింగాలగణపురం**



మండలంలోని బండ్లగూడం గ్రామంలో ఓటు హక్కును గురు వారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి విని యోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- నాగారంలో రాత్రి ఎనిమిది గంటల వరకు పోలింగ్

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండల పరిధిలోని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల గురువారం ప్రశాంతంగా ముగిసాయి. మండ లంలోని నాగారం గ్రామంలో బూత్ నెంబర్ 201లో మొత్తం ఓట్లు 1194 ఉండగా రాత్రి ఎనిమిది గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం పోలింగ్ సమయంలో ఈవీఎంలు మోరాయిం చడంతో ప్రజలు పనుల్లోకి వెళ్లి మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం పూట ఒకే సారి ఓట ర్లు రావడంతో ఎన్నికల అధికారులు పోలింగ్ జరిపారు. పోలింగ్ కేంద్రం వద్ద సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌లు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



# పాలకుర్తిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







- 86.68 పోలింగ్ శాతం నమోదు
- 2018లో 89.01 శాతం,
- 2023లో 86.68 శాతం
- 2.33 తగ్గిన పోలింగ్ శాతం

**నవతెలంగాణ-పాలకుర్తి**

తెలంగాణలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం పాలకుర్తి నియోజకవర్గం లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని పాల కుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికా రి రోహిత్‌సింగ్ తెలిపారు. పాలకుర్తి నియోజక వర్గంలోని 6 మండలాలలో 294 బూతులు ఉ న్నాయని, 2 లక్షల 51 వేల 490 మంది ఓట ర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో పాలకుర్తి ని యోజకవర్గంలో 81.23% పోలింగ్ జరిగింద ని, ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకున్నారని తెలిపారు. మండలం లోని వావిలాలలో 112 బూతులో రెండు గంట లపాటు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు ఇ బ్బందులకు గురయ్యారు. అప్రమత్తమైన అధికా రులు సమస్యను పరిష్కరించడంతో ఓటర్లు త మ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో 89.01 శాతం పో లింగ్ నమోదు కాగా, 2023లో జరిగిన సాధా రణ ఎన్నికల్లో 81.23 శాతం పోలింగ్ నమోద యిందని, 2018తో పోలిస్తే పాలకుర్తి నియో జకవర్గంలో 7.78 శాతం పోలింగ్ తగ్గిందని తెలిపారు. ప్రజలు తమఓటు హక్కును విని యోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు.

### ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**కొడకండ్ల :** మండలంలోని వివిధ గ్రామా ల్లో గిరిజన తండాల్లో సార్వత్రిక ఎన్నికల ఓటిం గ్ ఏలాంటి ఘటనలు లేకుండా ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగాయి. మండలంలో 81.23 శాతం పోలింగ్ నమోదు కాగా హరి జన తండాల్లో 90 శాతం గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం ఓటింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రా లను మంత్రి దయాకర్ రావు, కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డిలు సందర్శించి పోలింగ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుం డా ఉండేందుకు స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.







**నవతెలంగాణ-దేవరుప్పుల**

పాలకుర్తి నియోజకవర్గం మండలంలోని మాధాపురంలో లకావత్ తండాలో టీపీసీసీ సభ్యు డు డాక్టర్ లకావత్ లక్ష్మి నారాయణ నాయక్-లకావత్ ధనవంతి (మాజీ జెడ్పీచైర్ పర్సన్) కుటుం బ సభ్యులు, మండలంలోని దర్మగడ్డ తండాలో యువతులు, మండలంలోని నీర్మాల గ్రామంలోని ప్ర భుత్వ పాఠశాలలో తన ఓటు పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.









స్టేషన్‌ఘన్‌పూర్‌లో వృద్ధులను ఓటింగ్ కేంద్రాలకు తీసుకువస్తున్న ఎన్నికల సిబ్బంది, బారులు తీరిన ఓటర్లు, ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే రాజయ్య కుటుంబ సభ్యులు





మండల కేంద్రంలోని దళితవాడలో పోలింగ్ బూత్ నెంబర్ 118 ఓటింగ్ సరళిని పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి, నెల్లుట్లలో ఓటు వేసిన ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి. కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



## మహిమాన్విత క్షేత్రం శ్రీ విరాచల జీడికంటి

- నేడు స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

రెండవ భద్రాద్రి పేరుగాంచిన ప్రతి ఏటా రెండు పర్యాయాలుగా రాములోడి కళ్యాణంతో పావనమైన పుణ్యక్షేత్రం.సీతమ్మ కోరిందని మా యలేడిని వెంటాడుతూ శ్రీరాముడు పాదం మోపిన పవిత్ర ప్రాంతం జీడికల్. బంగారు జింక రూపంలోని మారీచుడు రామబాణంతో ప్రాణాలు వదిలిన ప్రదేశం లేడిబండగా ప్రసిద్ధి గాంచిన ప్రాంతం. రాముడు బాణం ఎక్కుపె ట్టిన చోట బండ పై అదిమిన పాదాల గుర్తులు రాముడు చరిత్రకు తరతరాల జాడలయ్యాయి. స్వయంభూ మూలవిరాటుగా దశరథ తనయు డు కొలువైన జీడికల్ రామాలయం ప్రస్తుతం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతుంది.జగన్మాతా జానకిదేవితో శ్రీరామ కళ్యాణమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్తీక చవితి సందర్భం గా డిసెంబర్ 1న కళ్యాణానికి సుమూర్తం స మీపిస్తోంది.ఈ ఆలయంస్వయంభూ రామ చంద్రమూర్తికి శ్రీరామ నవమి, కార్తీక చవితి రోజుల్లో కళ్యాణం జరిపిస్తుంటారు. రామయ్య మీసాలతో దర్శనమివ్వడం ఇక్కడి ప్రత్యేకత. గ ర్భాలయంలో 40అడుగు లోతైన పాలగుండం లోని జలం తీర్థం మౌతుంది. లేడిబండ పై రా ముడి బొటనవేలు ముద్రిక నుంచి నీరు ఉబికి రావడం విశేషం.నైజాం కాలంలో స్వామి వారి ని నమ్ముకున్న నవాబుకు మగ సంతానం కలి గిందని ఆ భక్తితోనే కార్తీక మాసంలో జరిగే క ళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రా లు సమర్పించినట్టు చరిత్రాక ఆధారాలున్నా యి. వీరాచలం ప్రదేశంలో తపస్సు చేస్తున్న వీ రుడుకి దర్శనమిచ్చి ఆ వీరుడి కోరిక మేరకు వీ రాచలం కొండ పై స్వామి వారు కొలువైయ్యా రని పురణగాధలు చెపుతున్నాయి.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-పెద్దవంగర**

వారంతా చిన్ననాటి స్నేహితులు, అంతా కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి, ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలో కొట్టుకుపోయి మృతి చెందాడన్న విషయం తెలుసుకొని ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని, బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపారు. తమకు చేతనైన సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నగదును సేకరించి, ఆ మొత్తాన్ని స్నేహితుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పిండి శ్రీను (38) జూలై నెలలో కురిసిన వర్షాలకు వరదలో కొట్టుకుపోయి మృతి చెందాడు. 2000-01 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి మృతుని ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలనే సంకల్పంతో 12,500 రూపాయలు సేకరించి, స్నేహితుడి భార్య రాధిక, కుమారుడు సాయి చరణ్‌కి అందజేశారు. స్నేహితుడితో ఉన్న జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంతోష్, సోమన్న, మల్లేష్, కిషన్, రాజు, రవి, మస్తాన్, సరిత, స్వర్ణ, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లాలో77.50 పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాలో గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల పోలింగ్ శాతం 77.50 నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. సాయంత్రం 5గంటల వరకు డోర్నకల్ నియోజకవర్గంలో 79.32, శాతంమహబూబాబాద్ నియోజకవర్గంలో75.93 శాతం మొ త్తంగా 77.50 శాతం నమోదయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. ఇంకా క్యూ లైన్‌లో ఓటర్లు ఉండడంతో వారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్ ప్రక్రియ కొనసాగించారు.

## గూడూరు మండలంలో 84 శాతం పోలింగ్

**నవతెలంగాణ-గూడూరు**

మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో గూడూరు మండలంలో 84శాతం ఓట్లు పోలింగ్ అయ్యాయి మండలంలో 39 గ్రామపంచాయతీలో 50 పోలింగ్ బూతుల్లో 46,591 ఓట్లు ఉండగా 39,487 ఓట్లతో 84 శాతం పోలింగ్ పూరైంది. అతి స్వల్పంగా మర్రిమిట్ట పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కొనసాగగా అత్యధికంగా దుబ్బగూడం పోలింగ్ కేంద్రంలో కొనసాగింది. మండలంలో ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభం సాయంకాలం వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో పోలింగ్ పూరైంది. మండలంలోని పొనుగోడు, అయోధ్యపురం, గుండెంగా, గ్రామపంచాయతీలో రాత్రి ఎనిమిది గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మండలంలోని ఏజెన్సీ గ్రామమైన మట్టేవాడ ఓట్ల గ్రామపంచాయతీలో గిరిజనులు భారీ ఎత్తున ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. కొత్తగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువతీ, యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. గూడూరులోని 22వ పోలింగ్ బూతులో వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసుల సహకారంతో ట్రై సైకిల్లో వెళ్లారు ఓట్ల గ్రామంలో బోడ బాలు అనే వికలాంగుడికి ఓటు హక్కు రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థి హుస్సేన్ నాయక్ స్వగ్రామమైన మచ్చెర్ల గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు స్వతంత్ర అభ్యర్థి నునావత్ రమేష్ గూడూరు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మహబూబాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్, మంత్రి సత్యవతి రాథోడ్, కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ పలు గ్రామాలలో ఓటర్ సరళిని పరిశీలించారు. మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 6సెక్టార్ రూట్‌లో అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేశారు. తాహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, సిఐ పణిధర్, ఎస్సై రాణా ప్రతాప్, ఎస్ఐ వంశీధర్, పలు గ్రామాలలోని పోలింగ్ బూతులను పరిశీలించారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## గంగారాంలో ప్రశాంతంగా పోలింగ్

**నవతెలంగాణ-గంగారం**

మండలంలోని గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 10,780 జనాభా ఉండగా అందులో 8,820 ఓటర్లు ఉన్నారు. పురుషులు 4,432, స్త్రీలు4,381, థర్డ్ జెండర్ 1 ఉండగా 12 గ్రామపంచాయతీల్లో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు. గంగారాం984కు 897, కోమాట్లగూడెం 937కు 809, తిరుమలగండి 595కి 521, పుట్టాలబుపతి 270కి 241, చింతగూడెం 389కి 367, జంగలపల్లి 617కి 590, ఎల్లపురం 424కి 401, మర్రిగూడెం 590కి 507, మహాదేవునిగూడెం 287కి 266, రామరం 63కి 61, పందెం 259కి 230, కోడిశాలమిట్ట 293కి 276, కామారం 570కి 510, దుబ్బగూడెం 584కి 534, మడగుడా 1067కి 948,పోనుగొండ్ల 537కి 486, దుబ్బగూడెం 584 కి 534, మొత్తం పోలింగ్ అయిన ఓట్ల సంఖ్య 7,983లో మహిళలు 4024 ఓట్లు నమోదు కాగా, పురుషులు 3,959 ఓట్లు నమోదు అయ్యాయి. కాగా మండల మొత్తంలో 95 శాతం పోలింగ్ నమోదు కాగా మహిళలు అత్యధికంగా ఓటు వినియోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలలో ఆరోగ్య శిబిరాలు

**నవతెలంగాణ-మహబూబాబాద్**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ ఆదేశానుసారం ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు సబ్ యూనిట్ అధికారి వడ్డే బోయిన శ్రీనివాస్ తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ మెడికల్ క్యాంపులో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేయడం జరిగిందని, మహబూబాబాద్‌లో ఇందిరా కాలనీ, కృష్ణ కాలనీ, అంబేద్కర్ నగర్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, ప్రతి మెడికల్ క్యాంపులో ఆశ వర్కర్, హెల్త్ స్టాఫ్‌ని జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





- వెలికట్టలో, నాంచారి మడూరులో వీవీ ప్యాడ్‌ల మురాయింపు
- గంటల కొద్దీ లైన్లో ఉన్న మహిళలు, వృద్ధులు

**నవతెలంగాణ-తొర్రూరు**

తొర్రూరు మున్సిపాలిటీ, మండలంలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చాలా పోలింగ్ కేంద్రాలలో తాగునీటి వసతి లేక ఎండలో బారులు తీరి మహిళలు, వృద్ధులు నిలబడాల్సి వచ్చింది. ఐదు గంటల వరకు లైన్లో నిలుచున్న ఓటర్లను అనుమతించి గేట్లు వేశారు. వెలికట్ట గ్రామంలో 225 బూతులో మొత్తం 877 ఓట్లకు గాను 349 మంది ఓటు వేసిన తర్వాత వివి ప్యాడ్ ఎర్రర్ వచ్చి మొరాయించింది. సుమారు 20 నిమిషాల పాటు పోలింగ్‌ను నిలిపివేశారు. ఉన్నతాధికారులతో సంప్రదించి వివి ప్యాడ్‌ను మార్చి తిరిగి పోలింగ్ నిర్వహించినట్లు ఎన్నికల అధికారి రమేష్ తెలిపారు. అలాగే 228 బూతులో 1071 ఓటర్లు ఉండగా 11 గంటల వరకు 397 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్లు ఒక్కసారిగా తోపులాట జరగడంతో పోలింగ్ నెమ్మదిగా సాగింది. తాగునీరు లేక మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు. సరైన పోలీసు రక్షణ లేక ఓటర్లు పలుమార్లు పోలింగ్ బూతులోకి దూసుకు రావడం జరిగింది. వీరిని కంట్రోల్ చేయడం ఎన్నికల అధికారులకు సాధ్యం కాలేదు. దీనితో పోలింగ్ మందకోడిగా సాగిందని ప్రిసైడింగ్ ఆఫీసర్ సదానందం తెలిపారు. నాంచారి మడూరు గ్రామంలో వివి ప్యాడ్‌లోని ఒక బటన్ పని చేయకపోవడంతో పోలింగ్ ఆలస్యమైంది. అధికారులు గమనించి దానిని సరి చేశారు. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 64 వేల 19 మంది ఓటర్లు 74 పోలింగ్ కేంద్రాల ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. యువత పెద్ద సంఖ్యలో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం 6 మండలాల్లో 89 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

### బయ్యారంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు...!

### అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు

**బయ్యారం :** మండల వ్యాప్తంగా ఎన్నికల పర్వం ప్రశాంతంగా ముగిసింది. కొన్ని చోట్ల ఈవీఎంలు మురాయించగా, సంతులాల్ పోడుతండా గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీ వాసులు వారికి ఏ పార్టీ నాయకులు డబ్బులు ఇవ్వలేదు అన్న నెపంతో గంటల పాటు ఓటు వేయకుండా ఎన్నికలను బహిష్కరించారు. మండల పరిధిలోని వెంకట్రాంపురంలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇల్లందు నియోజకవర్గంలోని మండలంలో మొత్తం 43 పోలింగ్ బూతులు ఉండగా, పురుషులు 18,267, మహిళలు 18,864 మొత్తం ఓటర్లు 37,131 ఉన్నారు. మండలంలోని గందంపల్లిలో 36వ నెంబరు బూతులో, నారాయణపురం పంచాయితిలో 6 నెంబరు, బయ్యారం మండల కేంద్రంలోని 33 వ పోలింగ్ బూతులలో ఈవిఎంలు పోలింగ్ సమయంలో సాంకేతిక లోపంతో మొరియించాయి. ఇల్లందు నియోజకవర్గం సమస్యాత్మక ప్రాంతం కావడంతో ఎన్నికలు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ బూతులకు వచ్చిన వారికి ఓటు వేసేందుకు అనుమతి కల్పించారు. మండలంలోని సంతులాల్ పోడు పంచాయితి పరిధిలోని ఎస్సీ కాలనీ వాసులు తమ ఓటుకు డబ్బులు ఎవరు ఇవ్వలేదని ఓటు వేసేందుకు నిరాకరించారు. దీంతో స్థానిక రాజకీయ నాయకులు వారికి నచ్చ చెప్పడంతో ఓటింగ్‌లో పాల్గొనేందుకు స్థానికులు అంగీకరించి గందంపల్లిలోని పోలింగ్ బూతు 38వ నెంబరులో ఓటు వేసేందుకు బూతుల వద్ద క్యూలు కట్టారు. మండలంలో 43 పోలింగ్ బూతులు ఉండగా అత్యదిక శాతం పోలింగ్ బూతులో 42లో 87 శాతం, 43లో 89.6 శాతం ఓటింగ్ నమోదైంది. మండల కేంద్రంలోని జగ్గుతండా పోలింగ్ కేంద్రం ఎదుట ఓటర్లు గుమ్మిగుడి ప్రచారం చేస్తున్న భద్రత సిబ్బంది పట్టనట్లుగా వ్యవహరించడం జరిగింది.

# గార్లలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







- పోలింగ్ బూత్ వద్ద సొమ్మసిల్లిన వృద్ధుడు
- సీతంపేటలో గంటసేపు మొరాయించిన ఈవీఎం

**నవతెలంగాణ-గార్ల**

మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా ఇరవై గ్రామ పంచాయతీలలో 31 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా మండలంలోని సీతంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 175 బూత్‌లో గంటసేపు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. మండల వ్యాప్తంగా 29,745 ఓటర్లకుగాను 24,278 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 81.6 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తహశీల్దార్ స్వాతి బిందు తెలిపారు. మండలంలోని ఆయా పోలింగ్ బూత్‌లలో వీల్ చైర్‌లను ఏర్పాటు చేసి వృద్ధులను, వికలాంగులను సిబ్బంది బూత్‌లకు తరలించి ఎన్నికల నిర్వహణకు సహకరించారు. బాలుర ఉన్నత పాఠశాలలో 186 బూత్‌లో ఓటర్లు మిగిలి ఉండగానే సమయం గడిచిపోయిందని గేట్లు మూసి వేశారు.

### సొమ్మసిల్లిన పడిపోయిన వృద్ధుడు

మండలంలోని గోపాలపురం గ్రామంలో పోలింగ్ బూత్ వద్ద ఓటు వేయడానికి వచ్చిన పోలంపల్లి వెంకయ్య అనే వృద్ధుడు సొమ్మసిల్లి పడి పోగా గమనించిన స్థానికులు సీపీఆర్ చేయగా స్పృహ లోకి రావడంతో హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### క్యూలో రెండున్నర గంటల పాటు నిల్చున్న ఓటర్లు

ఏజెన్సీ మండలం కావడంతో నాలుగు గంటలకే పోలింగ్ ముగియడంతో పలు బూత్‌లలో ఓటర్లు రెండున్నర గంటల పాటు క్యూలో నిల్చుని ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్సై బానోత్ వెంకన్న అధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఓటరు జాబితాలో పేరు గల్లంతు... ఆందోళనలో వృద్ధురాలు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

ఓ వృద్ధురాలు బతికి ఉండగానే అధికారులు మాత్రం ఓటరు జాబితాలో చనిపోయినట్లుగా ఆమె పేరును గల్లంతు చేసిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో గురువారం చోటుచేసుకుంది. బాధితురాలు మెరుగు భూదేవి,ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన పూర్తి కథనం ప్రకారం... గ్రామంలోని 10వ వార్డులో 250 పోలింగ్ బూత్ లో ఆమె ఓటుహక్కు ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అందరిలాగే గురువారం ఉదయం భూదేవి ఓటువేయడానికి పోలింగ్ పోలింగ్ కేంద్రానికి ఓటర్ ఐడి కార్డుతో వచ్చింది. అధికారులు ఓటరు జాబితాలో పరిశీలించి భూదేవి చనిపోయినట్లుగా బూత్ లెవల్ అధికారి నుంచి మండలస్థాయి అధికారి వరకు నిర్ధారించినట్లుగా డిలీట్ చేసినట్లు ఉందని పోలింగ్ బూత్‌లో ఉన్న అధికారులు ఓటు వేయనీ యకుండా బయటకు పంపినట్లుగా బాధితురా లుతోపాటు ఆమె కుటుంబ సభ్యులు వాపో యారు. తన తల్లి బతికుండగానే చనిపోయినట్లుగా ఓటరు జాబితాలో ఎలా నమోదు చేస్తారని బాధితురాలు కుమారుడు మెరుగు తిరుపతి మండిపడ్డారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# చివరి నిమిషాల్లో పోలింగ్ వద్ద ఉద్రిక్తత

**లాటి ఝులిపించిన పోలీసులు**

**రసవత్తరంగా పోలింగ్**

**నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐదు పోలింగ్ కేంద్రాలు కొనసాగాయి. కాగా చివరి నిమిషాల్లో పోలింగ్ కేంద్రం గేటు బయట ఉద్రిక్తమైన వాతావరణం నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు దూషించుకోవడం జరిగింది. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క పోలింగ్ కేంద్రంలోకి రావడాన్ని గమనించిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఓడిపోతుందని బిఆర్ఎస్ గెలుస్తుందని నినాదాలు చేయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. నాయ



కులు ఘర్షణ పడి కొట్టుకోవడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సిఐ మండల రాజు పోలీస్ సిబ్బంది లాటికి పని చెప్పారు. అయినా తిరిగి ఆయా పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రం వద్ద పార్టీల గెలుపు కోసం నినాదాలు చేయడం జరిగింది.

**కనిపించని 144 సెక్షన్**

పోలింగ్ సమయం ముగిసే అంతవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆయా పార్టీల నాయకుల నినాదాలు ఘర్షణతో 144 సెక్షన్ పేరుకే అన్నట్లుగా కనిపించింది. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో నాయకులు ఉండాలి కానీ పోలీసుల నిర్లక్ష్యంతో ఆయా పార్టీల నాయకులు ఒక దగ్గర చేరి ఘర్షణ వాతావరణ నెలకొల్పారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ల ఓదార్పుతో ఇరు వర్గాలు శాంతించాయి.



## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తోపులాట

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి పరిశీలించేందుకు రాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది ఒకరి గల్లలు ఒకరు పట్టుకొని లాక్కుంటుండగా ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఎస్సై మచ్చ సాంబమూర్తి ఇరు వర్గాలను నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఎవరు వినక పోవడంతో పోలింగ్ కేంద్రంలోని గేటుకు తాళాలు వేశారు. అనంతరం అందరికీ నచ్చా చెప్పి పంపించారు. ఎమ్మెల్యే రమణారెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు మండల కేంద్రానికి రాగా అక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనతో కలిసి పోలింగ్ కేంద్రం లోపలికి వెళుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆబ్జెక్షన్ తెలిపారు. దీంతో నాయకుల మధ్య మాట పెరిగి గొడవకు దారితీసింది. అనంతరం ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీల నాయకులను చదరగొట్టారు. అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు.



## ఎన్నికలవేళ ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ

**మహాదేవపూర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గురువారం ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ ఏర్పడింది. ఓ వర్గానికి చెందిన వారు పోలింగ్ కేంద్రాల ఆవరణ వద్దకు రావడంతో ప్రత్యర్థి వర్గం వారు అభ్యంతరం తెలపడంతో నిర్వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది ఈ నేపథ్యంలో పోలీసులు నిత్యం చేసుకుని ఈరువర్గాలను చదరగొట్టే ప్రయత్నం చేస్తుండగా ఓవర్గం నాయకుడు అత్యూత్సాహం ప్రదర్శించి పోలీసులతో ఘర్షణ దిగాడు. స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ఇరు వర్గాల వారిని సముదాయించి పంపించారు. దీంతో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## డబ్బులు ఇవ్వలేదని నిరసన

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండల కేంద్రంలో టీచర్స్ కాలనీ సమీపంలో ఉండే ముస్లిం పైడ్ బాన్ కాలనీ కి చెందిన దాదాపు 50 మంది ఓటర్లు బీఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇవ్వకపోవడంతో నిరసన తెలిపారు కాంగ్రెస్ పార్టీకి జై గండ్ర సత్యనారాయణరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ పోలింగ్ బూతులోకి వస్తుండగా పోలీసులు పరుగులు తీసి నినాదాలు చేయవద్దని నచ్చిన వారికి ఓటు వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆ కాలనీ వాసులు మాట్లాడుతూ తమకు కాంగ్రెస్ పార్టీ నాయకులు 1000 రూపాయలు చొప్పున ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబ్బులు ఇవ్వకపోవడంతో తమ కులానికి చెందిన నాయకున్ని సంప్రదించగా డబ్బులు ఇస్తామని చెపిప చేతులు ఎత్తేయడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా వచ్చామని బాధితులు తెలిపారు.

## ఓటునువేసి స్టేటస్‌లో పెట్టిన యువకుడిపై కేసు

**నవతెలంగాణ-చిట్యాల**

ఎన్నికల సందర్భంగా తాను వేసిన ఓటును ఫోటో తీసుకుని స్టేటస్ లో పెట్టినందుకు యువకుడు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం గురువారం మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన జావేద్‌అనే వ్యక్తి స్టేటస్ లో తాను వేసినఓటు ఫోటోను పెట్టినందుకు పోలింగ్ స్టేషన్ 116 లో నీ జి రమేష్ ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు వ్యతిరేకంగా చట్ట విరుద్ధమైన చర్యకు పాల్పడినందుకు అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఓట్ల పండుగలో నోట్ల లొల్లి

**నవతెలంగాణ-మంగపేట**

ఐదేండ్ల పరిపాలనకు పట్టం కట్టే ఓట్ల పండుగలో అడుగడుగునా నోట్ల లొల్లి పర్వాలే కనిపించాయి. పాలనలో పారదర్శకత కోరుకునే ప్రజలు ఓటు వేయడంలో మాత్రం ఆ పారదర్శకతను చూపించలేకపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ మండలంలో రెండు ప్రధాన పార్టీల నాయకులు ఓట్లకు నోట్ల గాలన్ని ఎరగా వేసి లబ్ది పొందాలని చూసారు. ఇందులో భాగంగా ఓ పార్టీ వారు ఇతర జిల్లాల నుండి సిబ్బందిని దిగుమతి చేసుకుని మరీ డబ్బుల పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో అతి తెలివిగా వ్యవహరించి బూతుల వారిగా 100 ఓట్లకు ఒక్కొక్కరిని నియమించి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాగా ఒక కుటుంబంలోని వారు వేరు వేరు బూతులలో ఓట్లను కలిగివుండడంతో సమస్య మొదలైంది. డబ్బులు పంపిణీ చేయడానికి వచ్చిన వారు వారికి కేటాయించిన బూతుల పరిధిలోకి వచ్చిన వారికి మాత్రమే ఇచ్చి మిగతావారికి వేరే బూతు వారు ఇస్తారని నచ్చజెప్పారే గాని వాస్తవంలో ఎవరూ డబ్బులు ఇవ్వలేదు. మరో పార్టీ వారు ఈ డబ్బుల పంపిణీ విషయంలో అతి తెలివికి పోకుండా కుటుంబంలోని వారందరికి అందేలా జాగ్రత్త పడినప్పటికి చివరి నిమిషంలో డబ్బులు చాలక కొన్ని వార్డులకు డబ్బులు పంచలేదు. ఓట్ల డబ్బులు వస్తాయని ఆశగా చూసిన వారికి నిరాశ ఎదురుకావడంతో కొంతమంది ఓటర్లు ఏకంగా ఆయా పార్టీల ప్రధాన నాయకుల ఇండ్లకు వెళ్లి డబ్బులు ఇస్తారా ఇవ్వరా అని నిలదీశారు. పదుల సంఖ్యలో ఏకమైన ఓటర్లు పార్టీల నాయకులు ఎక్కడ కనిపిస్తే అక్కడే పట్టుకుని లొల్లికి దిగారు. పంచమని ఇచ్చిన డబ్బులను స్థానిక నాయకులు కాజేశారని కన్నెర్ర జేశారు. ప్రజాస్వామ్య దేశంలో నిస్వార్థ రాజకీయాలను ఆశించే ప్రజలే 1000 రూపాయలకు తమ ఓటును అమ్ముకునేందుకు సిద్ధపడటమే గాక ఇవ్వని వారిపై దూషణలకు దిగేస్థాయికి వెళ్లడం విశేషం.

## వృద్ధులు, వికలాంగులకు సాయం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండలంలో గురువారం జరిగిన అసెం బ్లీ ఎన్నికల సందర్భంగా వృద్ధులకు వికలాగలకు ఓటు హకః్కను వినియోగించేందుకు వీలు చైర్ ద్వారా, ఆటోల ద్వారా వారి బంధువులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగస్తులు దగ్గరుండి వారికి సహాయపడ్డారు. ఈ సందర్భంగా రాపెల్లి కోట గ్రామంల కాలు విరిగిపోయిన వృద్ధుడిని ఆటో ద్వారా తీసుకువచ్చి ఓటు హక్కున వినియోగించుకునేలా చేశారు.



## ఎన్నికల సందర్భంగా భారీబందోబస్తు

**నవతెలంగాణ-మహదేవపూర్**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహాదేవపూర్ మండలం లోని 34 పోలిస్ స్టేషన్ల ద్వారా గురువారం జరిగినఎన్నికల సందర్భంగాకాటారం సబ్ డివిజన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు సిఐలు, 10 మంది ఎస్ఐలు ఆరు కంపెనీల సిఆర్పిఎఫ్ పోలీసులు, సివిల్ హెూంగార్డులు పర్యవేక్షణలో ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బంధవస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మహాదేవపూర్ మండలంలోని 34 పోలీస్ స్టేషన్ ద్వారా ఎన్నికలు ఎలాంటి సమస్యలు జరగకుండా నిర్వహించడం జరిగిందని సిఐ కిరణ్ కుమార్, ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలన

**నవతెలంగాణ-మహదేవపూర్**

మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఎన్నికల పరిశీలనాధికారి శ్రీధర్ పోలింగ్ బూతులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అం దుతున్న సేవలను వివిధ సదుపాయాలను పరిశీలించారు. అనంతరం స్థానిక అధికారులతో మాట్లాడి పోలింగ్ వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య, సీఐ కిరణ్, ఎస్సై రాజ్‌కుమార్, భవానిసేన్ రెవెన్యూఅధికారులు ఉన్నారు.

## ఓటర్లకు దోసకాయలు పంపిణీ

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం ఎన్నికల సందర్భంగా వచ్చిన ఓటర్లకుమహదేవ్పూర్ మండల కేంద్రం చదివినమహాదేవపూర్ మండల కేంద్రం చదివిన కూరగాయల దయాకర్ దోసకాయలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఓటర్లు ఉదయం లేచి వారు ఏ పని లేకుండా వచ్చి ఉండడంతో వారికి సాయం చేయాలనే ఉద్దేశంతో ఓటర్లకు ఏ పార్టీకి సం బంధం లేకుండా అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులకు ఓటర్లకు ఉచితంగా దోసకాయలు పంపిణీ చేశాడు.



## ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలు మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలో అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు తప్ప ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. మండల వ్యాప్తంగా 35 పోలింగ్ బూత్‌లలో మొత్తం 80.50శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల సెక్టోరియల్ అధికారులు తెలిపారు. నీటిపారుదల శాఖ ఏఈ క్రాంతి ఆధ్వర్యంలోని 16 బూత్‌లలో 80.0 శాతం ఓట్లు పోలు కాగా వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి కళ్యాణి ఆధ్వర్యంలో 19 పోలింగ్ బూత్‌లలో 81.00 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో మందకుడిగా ప్రారంభమైన పోలింగ్ అరగంటలోనే వేగం పంచుకుంది. 12 నుండి 1:00 సమయం వరకు మండలంలో 45శాతం ఓటింగ్ నమోదయింది. కొన్ని కూలింగ్ కేంద్రాల్లో సీనియర్ సిటిజన్స్ ఒకసారిగా రావడంతో మూడు నుండి నాలుగు బూత్‌లకు ఓకే వీల్ చైర్ ఉండడం వల్ల వృద్ధులను తరలించడంలో కొంత జాప్యం ఏర్పడింది. మరి కొందరు వృద్ధులు ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నారు. రెండు మూడు బూతులు ఉన్నచోట 3 వీల్ చైర్స్ తో పాటు సిబ్బందిని కేటాయించినట్లయితే వృద్ధులకు అనుకూలంగా ఉండేది అన్న ఆశాభావాన్ని ఓటర్లు వ్యక్తం చేశారు. దుంపల గూడెం గ్రామంలోని రెండు బూత్‌లలో ఒక బూత్‌లో సుమారు 1100 ఓట్లు మరో బూత్‌లో కేవలం 250 ఓట్లు మాత్రమే కేటాయించడంతో 1100 ఓట్లు కేటాయించిన పోలింగ్ బూత్‌లు స్త్రీ పురుష ఓటర్లు గంటల తరబడి బారులు తీరి ఓటు వేయాల్సి వచ్చింది. 2014, 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగిందని అధికారులు తెలుపుతున్నారు.



నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

## సత్తన్నకు ఓటు వేయలేదనే మనస్థాపంతో చేయి కోసుకున్న యువకుడు

**నవతెలంగాణ-గణపురం**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు ఓటు వేయలేదనే మనస్థాపంతో బ్లేడుతో చెయ్యి కోసుకున్న సంఘటన గణపురం మండలం గొల్లపల్లిలో గురువారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గణపురం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల సంపత్ ములుగు జిల్లా కేంద్రంలో ప్లంబర్ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో ఎన్నికల పోలింగ్ భూపాలపల్లి జిల్లాలో నాలుగు గంటల వరకే ముగియడంతో ఆ విషయం తెలియని ఆ యువకుడు 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందనే ఉద్దేశంతో ఓటు వేయాలనే తపనతో గొల్లపల్లి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నాడు. అప్పటి వరకే టైం అయిపోవడంతో ఎన్నికల సిబ్బంది టైం అయిపోయిందని నాలుగు 15 నిమిషాలు అవుతుందని చెప్పడంతో మనస్థాపానికి గురైన యువకుడు అందరూ చూస్తుండగానే బ్లేడుతో చెయ్యి కట్ చేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి వెళ్దాం అన్నా ఆ యువకుడు వినకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు ఫోన్ చేసి ఆ యువకునితో మాట్లాడాడు. దీంతో ఆ యువకుడు ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నాడు.




# జయశంకర్ జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

**నవతెలంగాణ-భూపాలపల్లి**

చెదురు ముదురు సంఘటనలు మినహాయిస్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని భూపాలపల్లి మండలంతో పాటు ఘనపురం, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, శాయంపేట, గోరి కొత్తపల్లి, మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి, ఎల్లారెడ్డిపల్లి, గ్రామాలలో ఈవీఎంలు మొరాయించడంతో అప్రమత్తమైన అధికారులు మళ్లీ వాటిని సరిచేసి పోలింగ్ కొనసాగింది. అట్లాగే మంథని నియోజకవర్గ పరిధిలో ఉన్న కాటారం, మలహర్రావు, మహాదేవపూర్, మహా ముత్తారం, పలిమల మండలాల్లో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగాయి.

**ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు :**

భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, తన స్వగ్రామమైన గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 14వ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు తన స్వగ్రామమైన ధన్వాడలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు తన స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఎస్పీ నుండి చల్ల నారాయణరెడ్డి వారి సొంత గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కూడా జిల్లా కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కూడా...**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి పుల్లూరి రామయ్యపల్లి మండల పరిషత్ పాఠశాలలో 79 పిఎస్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పిఎస్ నెంబర్ 79 కుందూరు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో క్యూ లైన్ లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్ ఎ ఎస్‌పి లత, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ రమాదేవి పోలింగ్ స్టేషన్ 33లో ఓటు హక్కు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగాయి.

**ఓటు వేసిన గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం :** భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ఆయన సతీమణి గణపురం జెడ్పీటీసీ గండ్ర పద్మతో కలిసి గురువారం ఉదయం 7గంటలకు వారి స్వగ్రామమైన బుద్ధారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తొలి ఓటును వినియోగించుకున్నారు. అనంతరం రెండో ఓటును గండ్ర పద్మ వినియోగించుకున్నారు. వారి వెంట గణపురం మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ తదితరులు ఉన్నారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలన**

గణపురం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు మండల కేంద్రంలో ఎనిమిది పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిని పరిశీలించి పోలింగ్ శాతాన్ని అధికారులతో తెలుసుకున్నారు అనంతరం మండలంలోని అన్ని గ్రామాలను పరిశీలించారు 36 కేంద్రాలలో జరుగుతున్న ఓట్ల శాతాన్ని పరిశీలించారు అనంతరం వారి అనుచరులతో పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలన

**నవతెలంగాణ-ఏటూరునాగారంఐటిడిఏ**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ హెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ విధానాన్ని గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క సాయంత్రం వేళ పోలింగ్ కేంద్రాల్లో తిరుగుతూ పోలింగ్ పరిశీలించారు. పోలింగ్‌ను సక్రమంగా చేపట్టాలని పోలింగ్ అధికారులకు ఆయా పార్టీ ఏజెంట్లకు సూచించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి చివరి నిమిషంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. కాగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తిరుగుతూ బూత్‌లను పరిశీలిస్తూ ఏమైనా క్రాస్ ఓటింగ్ జరుగుతుందా అని అంచనా వేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కూడా పోలింగ్ కేంద్రాల్లో తిరుగుతూ ఎలా జరుగుతుందో ఓటింగ్ విధానాన్ని తెలుసుకున్నారు. ఏటూరు నాగారం మండల వ్యాప్తంగా 28 పోలింగ్ కేంద్రాల్లో 23 వేల 150 మంది ఓటర్లు ఉండగా మేజర్ గ్రామపంచాయతీ అయిన ఏటూరునాగారంలో మొత్తం 11 పోలింగ్ కేంద్రాలలో 10728 ఉంది ఓటర్లు ఉన్నారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా కొనసాగడంతో పోలింగ్ అధికారులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.



**ప్రజలకు కార్యకర్తలకు రుణపడి ఉంటా : సీతక్క**

**మంగపేట :** ఎన్నికల్లో తనను ఆశీర్వదించిన ప్రజలకు, తన కోసం నిర్విరామంగా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఋణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. మండలానికి వచ్చిన సీతక్క కమలాపురం, మంగపేట, రాజుపేట గ్రామాలకు వెళ్లి పార్టీ కార్యకర్తలను కలుసుకుని వారి పని తీరును మెచ్చుకున్నారు. మండల కేంద్రంలో పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు ఓటములు సహజం అని గెలిచినా ఓడినా ప్రజల మధ్యలో ఉండి ప్రజా సేవ కొనసాగిస్తానని తెలిపారు. సీతక్క వెంట ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, చాద మల్లయ్య, చామకూరి కష్ణ, మహబూబ్ ఖాన్, హిదీయతుల్లా, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి బడి నాగజ్యోతి

**నవతెలంగాణ- తాడ్వాయి**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి, తన సొంత గ్రామంలో ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైందని ఓట్లు అందరూ సద్వినిని చేసుకోవాలని కోరారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోంది : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**




తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల విసిగిపోయి మార్పు కోరుకుంటున్నా రని, మార్పు కోసం డిసెంబర్ 3న వెలువడే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్,మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం దుద్దిళ్ల కాటారం మండ లంలోని స్వగ్రామం ధన్వాడలో ఓటుహక్కను వినియోగించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెరిగిన నిత్యావసర ధరలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులతో విసిగిపోయారని,అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారన్నారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల్లో యువత, మహిళలు, రైతులు,నిరుద్యోగులు,ఉద్యమ కారులతోపాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉన్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు, విద్య,వైద్యంపై పెద్దపీట వేయనున్నట్టు తెలిపారు.



**పోలింగ్ కేంద్రాలను పరిశీలన**

**కాటారం :**

అసెంబ్లీ సాధారణ ఎన్నికల లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఓటు హక్కును సొంత గ్రామాలలో వినియోగించుకున్నారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఎస్పి అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి కాటారం మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు కన్పిస్తోంది : పుట్ట మధు

**నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్**

అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నట్లు కన్పిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మంథని మండలం వెంకటాపూర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఉదయం నుంచి నియోజకవర్గంలోని ఆయా పోలీంగ్ కేంద్రాల్లో జరిగిన సరళి పరిశీలిస్తే ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే ఆదరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే 80శాతం ప్రజలు కేసీఆర్ సర్కార్‌ను కోరుకుంటూ తనను ఆశీర్వదిస్తున్నారని ఆయన తెలిపారు. ఐదేండ్లు దూరం చేసుకున్నామని, ఈసారి కాపాడుకోవాలనే మంథనినియోజకవర్గ ప్రజలు గొప్పగా ఆలోచన చేసి కారు గుర్తుకు ఓట్లు వేస్తున్నట్లు తెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతానని అన్నారు. సర్పంచ్ శ్రీపతి బాబు, తదితరులు ఉన్నారు

**పోలింగ్ కేంద్రాల పరిశీలన**

అసెంబ్లీ ఎన్నికల జరుగుతున్న క్రమంలో మంథని నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గురువారం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ స్కూల్‌లో ఏర్పటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. సర్పంచ్ శ్రీపతి బాబు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. అలాగే మహాదేవపూర్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు పరిశీలించారు. అనంతరం కాళేశ్వరంపోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**జిల్లాలోని మావో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ కిరణ్ ఖరే**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రశాంత%శీ%గా పోలింగ్ పక్రియ ముగిసింది., జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు, సిబ్బందికి నిరంతరం అందుబాటులో ఉండి, మావోయిస్ట్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అయా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, సూచనలు ఇస్తూ జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ఎస్పి పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలు పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూంకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల విధుల్లో సమర్థంతంగా పనిచేసిన సిఆర్పిఎఫ్, ఛత్తీస్గడ్ పోలిసు సిబ్బంది, జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించారు.

**స్ట్రాంగ్ రూం భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి**

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోని సి ఈ ఆర్ క్లబ్, మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్స్ మరియు స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరమైన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలించారు. ఈవీఎం ల భద్రతకై ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు మరియు కౌంటింగ్ హాలులవద్ద పూర్తిస్థాయిలో అవసరమయిన పటిష్ట భద్రతకై కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీసులు విధుల్లో ఉన్నారని అన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని కౌంటింగ్ ముగిసే వరకు ఎటువంటి భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని ఎస్పి పేర్కొన్నారు.





## గెలుపుపై ఓట్లతో ఎవరి ధీమా వారిదే

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

పోలైన ఓట్లతో గెలుపు మాదంటే మాదని పలు పార్టీలు ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధానంలో 80 శాతానికి పైగా ఓట్లు పోలు కావడంతో మండలంలో మెజారిటీ మాదంటే మాదని కాంగ్రెస్ బిఆర్ఎస్ వర్గాలు ధీమాతో ఉన్నాయి. ఫలానా గ్రామంలో పలానా పంచాయతీలు తమ పార్టీకి అధికంగా ఓట్లు పడ్డాయని ఒకరినొకరు సంతోషంతో ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తున్నారు. పలువురు సీనియర్ నాయకుల ఎగ్జిట్ పోల్స్ ప్రకారం మండలంలో ఈసారి టిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ జరిగిన విధానము సరళి బట్టి ఓటు వేసి వచ్చిన వ్యక్తుల అభిప్రాయాలను పరిగనలోకి తీసుకొని తాము ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కొందరు సీనియర్ రాజకీయ వేత్తలు తెలుపుతున్నారు. ఏ పార్టీ వారు ఆ పార్టీకి మెజారిటీ వస్తుందని చెబుతుండగా తటస్తులు మాత్రం ఈసారి కారు గుర్తు అని చెప్పడం గమనార్హం. ఏది ఏమైనా లెక్కింపు వరకు ఆగితేనే తుది ఫలితం వస్తుందని అంతవరకు వేచి చూడాల్సిందేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**కొన్ని రాజకీయ పార్టీలకు ఏజెంట్లు కూడా కరువు**

మండలంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 35 బూతులలో కొన్ని బూతులలో రెండు పార్టీలకు మాత్రమే ఏజెంట్లు ఉండగా మరికొన్ని బూతులలో మూడు పార్టీలకు మాత్రమే ఎన్నికల ఏజెంట్లు ఉన్నారు. చాలా పార్టీలకు మండల వ్యాప్తంగా ఏజెంట్లు లేకపోవడం వారి వారి ప్రచారంలో తిరిగిన నాయకులు కార్యకర్తలు కూడా ఇతర పార్టీలకు ఓటు వేయాలని సూచించారని ఓటర్లు తెలిపారు. మండలంలో ఓటింగ్ సందర్భంగా జరిగిన ఈ పరిణామాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయోనన్నా అనుమానాన్ని పలువురు ఓటర్లు వ్యక్తపరిచారు.




## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**మైలారంలో రాత్రి 7:30 వరకు కొనసాగిన పోలింగ్**

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి చిన్నచిన్న గొడవలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగాయి ఈ ఎన్నికలకు 36 పోలింగ్ కేంద్రాల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం కాగా మైలారం గ్రామంలో రాత్రి 7:30 వరకు పోలింగ్ జరిగింది భూపాలపల్లి జిల్లాలో నాలుగు గంటల వరకే పోలింగ్ ముగియడంతో లోపల ఉన్నవారికి అనుమతి ఇవ్వడంతో భారీ సంఖ్యలో మైలారం పోలింగ్ కేంద్రంలో ఉంటారు దీంతో ఎన్నికల సిబ్బంది నాలుగు గంటలకు తాళాలు వేసి లోపల ఉన్న వారిని ఓటు వేసే అవకాశం కల్పించారు దాదాపు రాత్రి వరకు 70 మంది ఓటు వేసేందుకు ఉండడంతో రాత్రి 7:30 వరకు ముగిసింది ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ఎస్సై మచ్చ సాంబమూర్తి గట్టి బందోబస్తు నిర్వహించారు కొత్త ఓటర్లు నూతన ఉత్తేజంతో భారీ సంఖ్యలో హాజరై ఓట్లు వేశారు



## గల్లంతయిన ఓట్లు..

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండల వ్యాప్తంగా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో కొన్ని ఓట్లు గల్లంతయ్యాయి. ఓటర్లు బూత్ లెవెల్ అధికారులను సంప్రదించిన ఫలితం లేక వెనుతిరిగి పోయారు. కాగా మరికొందరి ఓట్లు వారి గ్రామంలో కాకుండా ఇతర గ్రామాల బూతుల్లో ఉండడంతో సమాచారం తెలిసినవారు అక్కడికి వెళ్లి ఓట్లు వేశారు. కోటగడ్డ గ్రామానికి చెందిన ఓట్లు కొన్ని రాంనగర్ గ్రామపంచాయతీలో పోలింగ్ బూతులు రావడంతో తెలిసినవారు అక్కడకు వెళ్లి ఓటు వేసి వచ్చారు. అదేవిధంగా గోవిందరావుపేట గ్రామానికి చెందిన కొందరి కోట్లు తాడువాయి మండలం దామెరలో ఉన్నట్లుగా బూతు లెవెల్ అధికారులు గుర్తించారు. వద్ధులైన ఓటర్లు పూర్తి స్థాయిలో వీల్ చైర్ లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రెండు లేక మూడు బూతులకు ఒక వీల్ చైర్ ఉండడంతో పదుల స్థాయిలో వచ్చిన వద్దులు వీల్ చైర్ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితులు నెలకొన్నాయి.

# అంతటా పోలింగ్ ప్రశాంతం

**నవతెలంగాణ - పర్వతగిరి**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 45 పోలింగ్ బూత్లు, 4 సెక్టర్లుగా ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. మండలం లోని చౌటపెల్లిలోని 252 పోలింగ్ స్టేషన్లో ఈవీఎం రెండు సార్లు మొరాయించడంతో పోలింగ్ ఆఫీసర్లు ఈవీఎంను సెట్ చేసి పోలింగ్ను యదావిదిగా నిర్వహించారు. పర్వతగిరి హైస్కూల్లో ఏర్పాటు చేసిన 265 పోలింగ్ బూత్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి బీఆర్ఎస్ క్యాండేట్ ఎర్రబెల్లి దయాకర్రావు, ఆయన సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ బిజెపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పర్వతగిరిలోని పోలింగ్ సెంటర్లను సందర్శించి పోలింగ్ సరళిని ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అరూరి రమేశ్ అక్కడే మొదటి సారి ఓటు వేసి వెలుతున్న యువతులతో కలిసి ఫోటో దిగారు. కాగా అన్ని హంగులతో పర్వతగిరిలోని 262పోలింగ్ స్టేషన్ను మోడల్ పోలింగ్ స్టేషన్గా తీర్చిదిద్ది ఏర్పాటు చే శారు. కల్లెడలో దివ్యాంగులు, వద్దులను తీసుకు వెలుతున్న ఆటో డ్రైవర్కు పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్ తగుసూచనలు చేశారు.









**స్వల్ప ఘటనలతో ముగిసిన పోలింగ్**

**రాయపర్తి** :మండలంలో పోలింగ్ అధికారికంగా ముగిసింది. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసినట్టు అధికారులు ప్రకటించారు. అయితే మైలారం, తిర్మలాయపల్లి, బంధనపల్లి, పేర్కవేడు గ్రామాల్లో పోలింగ్ బూత్ల ముందు సాయంత్రం 6 గంటలు దాటినప్పటికీ క్యూ లైనులో ఉండి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిర్మలాయపల్లి గ్రామంలో 2453 ఓటర్లు ఉండగా రెండే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఓటర్లు క్యూ లైన్ లో గంట తెల్ల తరబడి వేచి అసహనానికి గురయ్యారు. మండల కేంద్రంలోని 169 పోలింగ్ బూత్ లో ఈవీఎం గంటపాటు మొరాయించడంతో ఓటర్లు క్యూ లైన్ లో బారులు తీరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పెర్కవేడు, బురహన్ పల్లి, మైలారం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి బూడిద సునీల్ కాట్రపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మైలారం గ్రామంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు వాగ్వాదనికి దిగి ఘర్షణ పడగా పోలీసులు రంగ ప్రవేశం చేసి స్వల్ప లాఠీ ఛార్జ్ చేయడంతో కార్యకర్తలు చేల్లా చెదురు కావడంతో గొడవ సద్దుమణిగింది. మండల వ్యాప్తంగా ఓటర్లు ఓటు హక్కును గించుకోవడానికి గతంలో కంటే అధికంగా మొగ్గు చూపారు. మొదటిసారి ఓటు వచ్చిన యువకులు ఉత్సాహంగా పోలింగులో పాల్గొన్నారు. చివరికి పోలింగ్ సరళి శాంతియుతంగా ముగిసింది.

**కాశిబుగ్గ** : తెలంగాణ రాష్ట్ర శాసన సభకు గురువారం జరిగిన ఎన్నికల్లో గ్రేటర్ వరంగల్ పరిధిలో 3,14,18,19, 20, 21వ డివిజన్ లలో ప్రశాంతంగా ముగిశాయి. మధ్యాహ్నం వరకు మందకోడిగా సాగిన పోలింగ్ ఆతరువాత పుంజుకుంది. మూడవ డివిజన్ పరిధిలోని పైడిపల్లి, ఆరేపల్లి, కొత్తపేట లలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 14వ డివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్, బాలాజీ నగర్ ఏనుమాముల లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో ఆయా డివిజన్ ల పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 18, 19, 20, 21వ డివిజన్ లలో కాశిబుగ్గ, ఎల్బీనగర్, క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, సొసైటీ కాలనీ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో మధ్యాహ్నం వరకు ఓటింగ్ మందుకోడిగా సాగిన తర్వాత పుంజుకుంది. కొన్నిచోట్ల ఓటర్లు తమకు ఇంకా డబ్బులు పంచలేదని డబ్బులు ఇచ్చాకే ఓటు వేస్తామని ఇంటి వద్ద ఉన్నారు. ఆతర్వాత నాయకులు సర్ది చెప్పడంతో ఓటింగ్ వేసేందుకు ముందుకు వచ్చారు.ఓటు వేసేందుకు వద్ధులు, కొత్త ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ బూతులకు వచ్చారు. వద్దులకు వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేసే సౌకర్యం కల్పిస్తామని తెలిపిన ఎన్నికల అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో వారు పోలింగ్ బూతుల వద్దకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ కు 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేశారు.



**నెక్కొండ** : నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 44940 ఓటర్లకు గాను ఎన్నికల సంఘం 8 సెక్టార్లుగా విభజించి 54 పోలింగ్ బూత్లను 24 కేంద్రాల్లో ఏర్పాటు చేసింది. మండలంలో అత్యల్పంగా సాయి రెడ్డిపల్లి పోలింగ్ కేంద్రంలో 659 ఓట్లుండగా, అత్యధికంగా నెక్కొండలో 5797తోపాటు రెడ్లవాడ గ్రామంలో 3922 ఓటర్లున్నారు. నెక్కొండతోపాటు గుండ్రపల్లి, పెద్దకొర్పోలు, అలంఖానిపేట, అప్పల్రావుపేట, తోపనపల్లి పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్రెడ్డి సందర్శించారు. మండలంలో మొట్టమొదటిసారిగా యువ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. బొల్లికొండ, మడిపల్లి, పత్తిపాక, పనికర గ్రామాల్లో ఒక్కటి మాత్రమే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నడుమే హెూరాహెూరీగా సాగినట్లు సమాచారం. ఏసీపీ తిరుమల్ నెక్కొండ పోలీంగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిపై అధికారులతో మాట్లాడారు. సమ్మస్యాత్మక పోలీంగ్ కేంద్రాల తోపాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీఐ హతిరామ్ ఆధ్వర్యంలో ఎస్సై జానీపాష, పోలీసు సిబ్బంది పోలింగ్ కేంద్రాల పటీష్టంగా బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ సమయం ముగిసిన వెంటనే పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ సామాగ్రిని ఈవీఎంలు, వివిప్యాట్లను సిబ్బంది సీజ్చేసి వరంగల్కు తరలించారు.



## వృద్ధులు, వికలాంగులు స్ఫూర్తిదాతలు

**మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు**

**నవతెలంగాణ - మట్టెవాడ**

ఓటు హక్కు వినియోగించుకోవడంలో వృద్ధులు వికలాంగులు ముందు వరుసలో ఉన్నారని వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు గుండ ప్రకాష్ రావు అన్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికలలో భాగంగా గురువారం 24వ డివిజన్ మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం నడవడానికి ఓపిక లేకున్నా వీల్ చైర్ లలో వద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రాగా వారికి సగర్వంగా స్వాగతం పలికి గౌరవించారు. తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నికలలో వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నో వ్యయా ప్రయాసలు ఓర్చి ఓటు వేయడానికి రావడం మనందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకొంటేనే దేశానికి మంచి నాయకులను అందించగలుగుతామని అన్నారు..



## వర్ధన్నపేటలో పోలింగ్ ప్రశాంతం

**పోలింగ్ స్టేషన్ సందర్శించిన సీపీ**

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వర్ధన్నపేట నియోజకవర్గంలో అసెంబ్లి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలో మొత్తం 269192 ఓట్లు ఉండగా 73 శాతం ఓట్లు పోలయ్యాయి. వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 206, 207, 208 పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ జో కిషోర్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులకు వాలెంటైర్లు మెరుగైన సేవలు అందించారు. వర్ధన్నపేట పుష్కస్ పాఠశాలలో నిర్వహించిన పోలింగ్ కేంద్రాల్లో హైదరాబాద్ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్ పొందుతున్న ట్రైని ఎస్ఐ అమూల్య పోలింగ్ కేంద్రం వద్ద చిన్నపిల్లను ఆడించడం ఆకర్షణగా నిలిచింది. 18 ఏళ్ల నిండిన యువతకు నూతనంగా ఓటు హక్కు రావడంతో ఎన్నికలలో ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో ఆశ వర్కర్లు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు కౌంటర్ ఏర్పాటు చేశారు. అలాగే వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఫూస్కోస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ కుటుంబ సమేతంగా హాజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

20వ డివిజన్ లోని శాంతినగర్ వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ వద్ద గురువారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఓటింగ్ సరళి పరిశీలించేందుకు వచ్చిన వరంగల్ తూర్పు బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్ కు స్థానిక కార్పొరేటర్, ఇటీవలే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన గుండేటి నరేంద్ర కుమార్ ఎదురుపడ్డారు. ఈసమయంలో బాయ్ బాయ్ నరేందర్ అంటూ కార్పొరేటర్ నరేంద్ర కుమార్ చేతులు ఊపడంతో ఎమ్మెల్యే వెంటనే కారు దిగి గూ... పగలగొడతా ఎవరిని అంటున్నావురా అంటూ నరేంద్ర వైపు వెళ్లడంతో దానికి ప్రతిగా కార్పొరేటర్ నరేంద్ర కుమార్ నీ గూ.. పగలగొడతా, ఎన్నికల అనంతరం నిన్ను చౌరస్తాలో నిలబెడతా అంటూ ఎదురుదాడికి దిగారు. దీంతో ఇద్దరు మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వెంటనే స్థానిక నాయకులు పోలీసులు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

# తూర్పులో ఎన్నికలు ప్రశాంతం

**నవతెలంగాణ - మట్టెవాడ**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలో భాగంగా గురువారం తూర్పు నియోజకవర్గంలో ఎన్నికలు చిదురు, ముదురు, ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసాయి. అక్కడక్కడ సంఘర్షణలు, వాగ్వాదానాలు చోటు చేసుకున్నప్పటికీ పోలింగ్ విజయవంతం అయింది. ఈసాయి ఓటర్ల లో పోలింగ్ పట్ల అనాసక్తి ప్రదర్శించడంతో తూర్పు లోని అన్ని డివిజన్లలో పోలింగ్ శాతం అత్యల్పంగా నమోదు చేసుకున్నాయి. తూర్పు నియోజకవర్గంలో కూలి పనులు చేసుకునే బీద ప్రజలు ఉదయమే తమ ఓటు హక్కును వినియోగించుకొని తమ తమ పనుల్లోకి వెళ్లి అందరికీ మార్గదర్శకంగా నిలిచారు. అయితే ఇదే స్ఫూర్తిని మిగతా ప్రజలు చూపించకపోవడంతో 9 గంటల నుండి 3 గంటల వరకు తూర్పు నియోజకవర్గం లోని అన్ని డివిజన్లలో పోలింగ్ అత్యంత మందకోడిగా సాగింది. కొత్తవాడ, రంగంపేట, రామన్నపేట, గిర్మాజిపేట, పుప్పాల గుట్ట, శివనగర్, కరీమాబాద్, రంగసాయిపేట, కిల వరంగల్, దేశాయిపేట, పలు ప్రాంతాలలో ప్రజలు ఓటింగ్ పట్ల అనాసక్తిని ప్రదర్శించారు. మూడు గంటల అనంతరం అన్ని పోలింగ్ బూతుల వద్దకు ఒక్కసారిగా ప్రజలు ఓట్లు వేయడానికి రావడంతో క్యూలైన్ ల వద్ద ఒక్కసారిగా రద్దీ పెరిగి రోడ్ల మీద వరకు ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం ఐదు గంటల వరకు క్యూ లైన్ లో నిలబడి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలు ఓట్లు వేయడానికి అంతగా ముందుకు రాకపోవడంతో పోలింగ్ ముగిసే సమయానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో 64శాతం ఓట్లు పోలయ్యాయి.

**కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు చేసిన ఎలక్షన్ కమిషన్**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల అధికారులు అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద సకల ఏర్పాట్లు చేశారు. ఓటర్లకు ఎండ తగలకుండా టెంట్లు, త్రాగడానికి మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని, ఏర్పాటు చేయడంతో పాటు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఎత్తితే వెంటనే స్పందించి వైద్యం అందించేలా ఔషధాలతో కూడిన సిబ్బంది ని నియమించారు. జ్వరంతో బాధపడే వారికి, కళ్ళు తిరిగి కింద పడ్డ, వాంతులు, విరోచనాలు, లాంటివి తలెత్తితే వెంటనే వైద్యం అందించి ఔషధాలను అందించారు.

**వద్ధులను వీల్ చైర్లలో తరలింపు**

వద్దులు, వికలాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు పకడ్బందీ చర్యలను తీసుకున్నారు. ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం వద్ద సహాయకులను నియమించి నూతన వీడ్ చైల్డ్ లను సమకూర్చారు. నడవలేని పరిస్థితిలో ఉన్న వద్దులను సహాయకులు వీల్ చైర్లలో ఎక్కించి వారు ఓటు వేసేలా చర్యలను చేపట్టారు. వద్దులు వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల సహాయకులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

**అక్కడక్కడ ఉద్రిక్త వాతావరణం**

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎన్నికలలో అక్కడక్కడ చిన్నచిన్న ఘర్షణలు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటా పోటీగా నినాదాలు చేసుకోవడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది కాశిబుగ్గ ప్రభుత్వ పాఠశాల వద్దకు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ అని నినాదం చేయడం తో పోటీగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేయడంతో ఉద్రిక్త నెలకొంది. పోలీసులు ఇరువురిని మందలించి పక్కకు పంపించడంతో గొడవ సద్దుమణిగింది. పెరిక వాడలో జరిగిన ఘటనలో పోలీసులు అత్యుత్సాహంతో ప్రజలపై చేసిన దాడిలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. కొన్నిచోట్ల కార్పోరేటర్లకు కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదం జరిగింది. పోలీసుల జోక్యంతో గొడవలు సర్దుమనిగి ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**నవతెలంగాణ-శాయంపేట**

పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని దర్గా సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారి సింధు వైష్ణవి అక్కడికక్కడే మరణించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లా నేరేడుపల్లి గ్రామానికి చెందిన బోడకుంట్ల రాంబాబు బ్రతుకుతెరువు కోసం వరంగల్ పట్టణంలో నివసిస్తున్నాడు. గురువారం సార్వత్రిక ఎన్నికలలో తన ఓటు వినియోగించుకోవడానికి కూతురు సింధు వైష్ణవితో తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామం నేరేడుపల్లెకు వస్తుండగా, మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారులోని దర్గా సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనుక నుండి ఢీ కొట్టడంతో సింధు వైష్ణవి అక్కడికక్కడే మరణించింది. రాంబాబుకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# టెన్షన్... టెన్షన్...

- పెరిగిన ఓటింగ్ శాతం 86.03, పల్లగుట్టలో రాత్రి వరకు సాగిన పోలింగ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎన్నికలు అక్కడక్కడ ఈవీఎంల చిన్నపాటి సమస్యల తలెత్తగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేసేందుకు ప్రజలు పోటెత్తడంతో రికార్డ్ స్థాయిలో 80శాతం పోలింగ్ నమోదైంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కడియం శ్రీహరి (బీఆర్ఎస్) సింగపురం ఇందిర (కాంగ్రెస్) తరుపున బరిలో నిలిచిన విషయం తెలిసిందే.. శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ ఈసారి పెరిగింది. గురువారం పోలింగ్ అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది.ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి పెద్దమొత్తంలో ఓటర్లు తమ ఓటు హక్కును వేయించుకున్నారు. సుమారుగా 86.03శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల్లో పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు సాగాయి. 145, 147, పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మోరాయించడంతో కాస్త ఇబ్బంది తలెత్తింది. పోలింగ్ కేంద్రం 75లో కూడా ఈవీఎం మోరాయించగా 20నిమిషాల్లో సరిచేశారు. ఉదయం మామూలుగా వచ్చిన ఓటర్లు, అటు తర్వాత మధ్యాహ్నం రెండు గంటల తర్వాత పెద్ద ఎత్తున ఓటర్లు తరలివచ్చారు.దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. ఒక్కొక్కరికి ఓటు వేసేందుకు కొద్దిగా సమయం పట్టింది. సాయంత్రం వేళలో సమయం దాటి కూడా కొంతమంది రావడంతో అనుమతి లేకపోవడంతో వెనుదిరిగారు. గడువు సమయం ముగిసినప్పటికీ అప్పటికే క్యూలైన్లో నిలబడిన వారికి అవకాశం ఇవ్వడంతో ఓట్లు వేశారు. కొన్ని కేంద్రాల్లో రాత్రి వరకు ఓట్లు వేశారు. ఓటింగ్ శాతం పెరగడంతో ఎవరికి లాభం చేకూరుతుందో ఎవరికి నష్టం కలుగుతుందో అని ఓటర్లు విశ్లేషించుకుంటున్నారు.

## ఓట్లకు డబ్బులు చెల్లించలేదని కూలీల ఆగ్రహం

**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన కూలీలు ఉపాధి లేక వరంగల్ పట్టణానికి వలస వెళ్లారు. గురువారం సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేయడానికి వస్తే బస్సు చార్జీలతో పాటు డబ్బులు చెల్లిస్తామని అధికార పార్టీ నాయకులు తెలియజేయడంతో 50 మంది కూలీలు గురువారం ఉదయం గ్రామానికి చేరుకున్నారు. తమకు డబ్బులు చెల్లించాలని అధికార పార్టీ నాయకుని ఇంటికి వెళ్లగా, గ్రామ ఎన్నికల ఇన్చార్జి ఇమ్మిడిశెట్టి సదానందం కూలీలకు కలవకుండా వెళ్లిపోవడంతో కూలీలు అధికార పార్టీ నాయకుని పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లకు డబ్బులు చెల్లిస్తామని, బస్సు చార్జీలు ఇస్తామని పిలిపించి ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని, పార్టీ ఇచ్చిన డబ్బులు నాయకుడే తీసుకుంటున్నాడని కూలీలు మండిపడ్డారు. డబ్బులు ఇవ్వని వారు ఎందుకు తమను పిలిపించారని అసహనం వ్యక్తం చేశారు. నాయకులు రాకపోవడంతో నిరాశతో పోలింగ్ కేంద్రానికి వెళ్లారు.

## సందేహాల నివృత్తికి సీఏలు దోహదం : సీఏ సుధీర్

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హరి కృష్ణ ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెం కష్ణ అధ్యక్షతన జీఎస్టీ వార్షిక ఆదాయ రిటర్న్, అవగహన సదస్సును వరంగల్ బ్రాంచ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ సిఏ చుండూరు సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ వార్షిక ఆదాయ రిటర్న్ దాఖలు చేసేటపుడు పాటించ వలసిన విధి విదానాలను కూలంకషంగా వివరించారు. సాధారణంగా డీలర్లు చేసే తప్పులను ఎలా సరి చూసుకోవాలో, జిఎస్టి నిబంధన చట్టాలలో వచ్చిన మార్పులను వివరించారు. చైర్మన్ సీఏ. రయబరపు హరికష్ణ మాట్లాడుతూ ఛార్టర్డ్ అకౌంటెంట్లు దేశ ఆర్థిక విధానంలో ప్రముఖ పాత్ర వహిస్తారని, జీఎస్టీ నోటీసుల పై ఎలాంటి వివరణ ఇవ్వలి అని, జిఎస్టి నోటీస్లు రాకుండా రిట ర్న్ ఫైల్ చేసే విధానాన్ని వివరించారు. ఎప్పటికప్పుడు నూతన చట్టాలలో జరిగే మార్పు చేర్పులకు పన్ను చెల్లింపు దారులకు, డీలర్స్‌కి వెనంటి ఉండి వారికి అమూల్య మైన సేవలను అందిస్తున్నారని అని పేర్కొన్నారు. ఉన్నత వర్గాల ప్రజలు ఆదాయ పన్ను దాఖలు చేసే సందర్భంలో స్థిరాస్తి చిరాస్తులు ఇతర ఆదాయ వనరులకు సంబంధించి వారి ఆదాయ వ్యయాలను నివృత్తి చేసుకునేందుకుఎంతోతోడ్పాటునందిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఐసిఏఐ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో వరంగల్‌లోని సీనియర్ సీఏలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చైర్మన్ సీఏ. రాయబారపు హరికృష్ణ, వైస్ చైర్మన్ సీఏ భగవన్ దాస్ ముందడ, కార్యదర్శి సీఏ సత్యనారయణ పూ జారి, ఎస్ ఐ ఆర్ సి కో-ఒప్టెట్ మెంబర్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫైనాన్షియల్ మే నేజమెంట్ సీఏ పీవీ నారాయణ రావు, సీఏ ఖీ. కరుణాకర్, సీఏ శ్రావణ్ కుమార్, సీఏ రాయన్న, సీఏ ఓం ప్రకాష్ లోయ, సీఏ సంధ్యారాణి, సీఏ దివ్య, ఇతర సీఏలు పాల్గొన్నారు.

## మండలంలో పోలింగ్ ప్రశాంతం

**నవతెలంగాణ-పెద్దవంగర**

మండలంలో గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలం మొత్తం మీద 85.3 శాతం పోలింగ్ నమోదైంది. మండల వ్యాప్తంగా 24990 ఓటర్లకుగాను, 21315 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మండలంలో 31 పోలింగ్ స్టేషన్లు, 16 లోకేషన్స్, 3 సెకర్టర్లు ఏర్పాటు చేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామంలో తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పోచారం, గంట్లకుంట, చిన్నవంగర గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి, లేగ రామ్మోహన్ రెడ్డి లు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిని పరిశీలించారు.
















వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తన సతీమని నాయిని నీలిమా రెడ్డితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో బీఆర్యస్ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు. ఓటు హక్కును వినియోగించుకున్న హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ దంపతులు. తొర్రూరులో ఓటు వేస్తున్న దుగ్యాల సుమన. చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇనుగుర్తి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలల్లోని 59 బూత్ లోకుటుంబ సమేతంగా గాయత్రి గ్రానైట్స్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గార్ల మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్ స్టార్ యువత ప్రలోభాలకు గురి కాకుండా నిజాయితీగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమెరికా నుండి ఓటు వేయడానికి ఇండియాకు వచ్చిన అయోధ్యపురం గ్రామానికి రూపురెడ్డి మన్మోహన్ రెడ్డి, ఉట్ల గ్రామంలో పోలీస్ బలగాల మధ్య పోలింగ్, మట్టేవాడ గ్రామంలో మొదటిసారి ఓటు హక్కులు వినియోగించుకుంటున్న యువతులు, స్వతంత్ర అభ్యర్థి మూలావత్ రమేష్ ఓటు హక్కు వినియోగించుకుంటున్న దృశ్యం. బిజెపి అభ్యర్థి జాటో తుస్సేన్ నాయక్ మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న దృశ్యం.